www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHI

ఆదివారం | 5-5-2024

Rajamahendravaram | Vijayawada | Hyderabad | Mahaboobnagar | Tirupathi | Visakhapatnam | Ananthapuramu | Karimnagar | Tadepalligudem | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Khammam | Kadapa | Ongole | Nallagonda | Nizamabad and Bengaluru

రాజమహేంద్రవరం సిటీ

నేడు తునిలో పవన్‌కల్యాణ్ సభ



తునిరూరల్, మే4: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆదివారం తునికి రానున్నారు. తుని నియోజకవర్గ కూటమి టీడీపీ అభ్యర్థిని యనమల దివ్య, ఎంపీ జనసేన అభ్యర్థి తంగెళ్ల ఉదయశ్రీనివాస్ తరఫున ప్రచారంలో పాల్గొననున్నారు. చామవరం రోడ్డులో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ ప్రాంతానికి హెలికాప్టర్‌లో పవన్ మధ్యాహ్నం రెండు గంటలకు చేరుకోనున్నారు. చామవరం నుంచి ఎస్.అన్నవరం మీదుగా తుని పట్టణానికి పార్టీ శ్రేణులతో భారీ ర్యాలీతో చేరుకుంటారు. తునిలో కొత్తపేట, గవర్నమెంట్ ఏరియా ఆసుపత్రి, ఆంజనేయస్వామిగుడి, రైల్వేస్టేషన్ రూటు మీదుగా గొల్ల అప్పారావు సెంటర్‌కు చేరుకుంటారు. అక్కడ బహిరంగ సభలో పవన్‌కల్యాణ్ ప్రసంగిస్తారు. దీంతో నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జ్ మధువీరేష్, ఆ పార్టీ నాయకులు గణేష్, బోనం చినబాబు తదితరులు హెలిప్యాడ్ ప్రాంతాన్ని పరిశీలించారు.



భూమి మీదా..జగనేనా : మీ పాసుబుక్‌పై జగన్ బొమ్మ..

బాబుకు వర్మ విజయతిలకం..

కాకినాడ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

జనచంద్రం..

కాకినాడలో నీరాజనం



ప్రజాగళం సభలో చంద్రబాబు పక్కన నిలబడి మాట్లాడుతున్న కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి కొండబాబు, ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

- ద్వారంపూడి జగన్‌రెడ్డి బినామీ
- కాకినాడను అక్రమాలకు కేంద్రంగా మార్చారు..
- మరొక పులివెందుల్లా చేయాలని చూస్తున్నారు..
- పవన్ కాలిగోటికి ద్వారంపూడి సరిపోడు..
- అలాంటి వాడిని చిత్తుగా ఓడించాలి
- బహిరంగ సభలో చంద్రబాబు పిలుపు

కలెక్టరేట్ (కాకినాడ), మే 4 : కాకినాడ సాగరతీరం జనచంద్రమైంది.. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబును చూసేందుకు వచ్చిన జనంతో నగరం పసుపుమయంగా మారింది. కాకినాడ జగన్నాథపురం అన్నమ్మ ఘాటీ సెంటర్ నుంచి నరసింహరోడ్, ఎన్టీఆర్ బ్రిడ్జి, సినిమారోడ్ మీదుగా సంతచెరువు సెంటర్ ప్రజాగళం బహిరంగ సభ ప్రదేశం వరకు రోడ్‌షో ఉత్సాహంగా కొనసాగింది. రోడ్‌షోలో ఎక్కడికక్కడ జనాలు బారులు తీసి పసుపు జెండాలతో చంద్రబాబుకు స్వాగతం పలికారు. తప్పెటగుళ్లు, కోలాటాలు, తీన్‌మార్ డాన్స్‌లతో హోరెత్తించారు.అనంతరం కాకినాడ సంతచెరువు సెంటర్‌లో శనివారం జరిగిన ప్రజాగళం సభలో ఆయన మాట్లాడారు. కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి జగన్‌రెడ్డి బినామీ అని చంద్రబాబునాయుడు అన్నారు. ద్వారంపూడి దొంగ అయితే జగన్‌రెడ్డి గజదొంగ అని ధ్వజమెత్తారు.వీరిద్దరూ కాకినాడ నగరాన్ని గంజాయి కేంద్రంగా, డ్రగ్స్ కేపిటల్‌గా, దొంగ బియ్యం రవాణా చేసే కేంద్రంగా తయారచేశారని విమర్శించారు. అలాంటి ద్వారంపూడిని ఎన్నికల్లో జనం చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. భూమి రికార్డులుంటేనే మార్చేసి భూములు కబ్జా చేసి ఇక్కడ ఎమ్మెల్యే ఇక ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అమల్లో ఉంటే కబ్జాలకు అడ్డే ఉండదని విమర్శించారు. ఎస్‌ఈజడ్‌లో 8700 ఎకరాలు కూడా చేతులు మారాయన్నారు. పరిశ్రమలు వస్తాయని ఎస్‌ఈజడ్ ద్వారా భూములు సేకరిస్తే వాటిని తరిమేసి ఎస్‌ఈజడ్‌ను సైతం లాగేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడలో వందకోట్ల రూపాయిల విలువైన భూదాన యజ్ఞం బోర్డు భూములను కాజేసేందుకు ద్వారంపూడి యత్నించారని ఆరోపించారు. జిల్లాలో పెద్దాపురం, జగ్గంపేట, అనపర్తి నియోజకవర్గాల్లో కోట్లాది రూపాయిల విలువైన గ్రానైట్ కొండలను తవ్వి అక్రమార్జన చేశారని విమర్శించారు. ఆఖరికి కాకినాడలో సీబీసీఎన్‌సీ ఆస్తులను సైతం కబ్జా చేసేందుకు యత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. 26 వేల మంది ఖాతాదారులకు కుచ్చుటోపీ పెట్టిన జయలక్ష్మీ కోఆపరేటివ్ బ్యాంకు అక్రమాలకు అండగా నిలిచి ద్వారంపూడి లబ్ధిపొందారని ఆరోపించారు. ప్రశాంత నగరంగా పేరొందిన కాకినాడను మరొక పులివెందుల్లా తయారు చేసేందుకు వీరు ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇలాంటి వైసీపీ రౌడీలకు ఓటువేయకుండా తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దొంగగా పేరుగాంచిన ద్వారంపూడికి పవన్‌కల్యాణ్‌కు సవాల్‌చేసే స్థాయి ఎక్కడ ఉందని ప్రశ్నించారు. పవన్‌కల్యాణ్ కాలిగోటికి ద్వారంపూడి సరిపోడని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అవసరమైతే కాకినాడ నగరంలో టెక్నాలజీ టవర్‌ను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌లు కాకినాడలోనే ఉండి అమెరికా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఉద్యోగాలు చేసే విధంగా అభివృద్ధి చేస్తామన్నారు. మత్స్యకారుల పాలిట పెనుశాపంగా తయారైన 217 జీవోను రద్దు చేసి.. మత్స్యకారులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. జిల్లాలో అన్ని స్థానాల్లో గెలుస్తామని, పిఠాపురంలో వర్మ బాగా పనిచేస్తున్నారని చంద్రబాబు కితాబిచ్చారు. కాకినాడ పార్లమెంట్ ఈవీఎంలో నెంబరు 9పై ఉన్న గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్, కాకినాడ అసెంబ్లీకి ఈవీఎంలో 4వ అంకెపై ఉన్న సైకిల్ గుర్తుపై ఓటు వేసి బీసీ నాయకుడు వనమాడి కొండబాబును గెలిపించాలని కోరారు.టీడీపీ నాయ కుడు పిఠాపురం వర్మ చంద్రబాబుకు గంధంతో కూడిన మాలను మెడలో వేశారు. కుంకుమ బొట్టుగా పెట్టి విజయం తమదేనని ప్రకటించారు.

అడుగడుగునా నీరాజనం

కాకినాడ రూరల్, మే 4: కాకినాడ రూరల్ నియోజకవర్గం కరప మండలం నడకుదురులోని హెలిపాడ్ వద్ద దిగి రోడ్డు మార్గాన రూరల్ మండలం తూరంగికి సాయంత్రం 6.10 గంటలకు టీడీపీ అధినేత చంద్రబాబు చేరుకున్నారు. ఆయనకు కాకినాడ రూరల్ కూటమి అభ్యర్థి పంతం నానాజీ ఘనస్వాగతం పలికారు. హెలిపాడ్ వద్దకు మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి, కోఆర్డినేటర్ పిల్లి సత్తిబాబు, కోకోఆర్డినేటర్ కటకంశెట్టి ప్రభాకర్, టీడీపీ జిల్లా ప్రధానకార్యదర్శి పెంకే శ్రీనివాసబాబా, నురుకుర్తి వెంకటేశ్వరరావు, చప్పిడి వెంకటేశ్వరరావు, వీవై దాస్, చిక్కాల రామచంద్రరావు చేరుకోగా అక్కడే కాసేపు చంద్రబాబు వారందరితో మాట్లాడారు. అనంతరం పి.గన్నవరానికి చెందిన కొంతమంది వైసీపీ నాయకులు మాజీ జడ్పీ చైర్మన్ నామన రాంబాబు ద్వారా చంద్రబాబు సమక్షంలో టీడీపీ చేరారు. తదుపరి ప్రచార వాహనంలో తూరంగికి చేరుకోగా భారీ గజమాలతో స్వాగతం పలికి సైకిల్ ర్యాలీతో చంద్రబాబును ఆహ్వానించారు. కాకినాడ సిటీ అభ్యర్థి వనమాడి కొండబాబు రెండురోజులుగా చంద్రబాబు పర్యటన విజయవంతంపై పార్టీశ్రేణులను సమాయత్తం చేశారు. నగరంలోని పలు ప్రాంతాల నుంచి చంద్రబాబు రోడ్‌షో చూసేందుకు తరలివచ్చారు. సినిమా రోడ్ తిలక్‌స్ట్రీట్ సెంటర్ వద్ద చంద్రబాబుకు స్వాగతం పలుకుతూ క్రేన్ సాయంతో గజమాల వేశారు. పది వేల మంది జనాలు తరలి రావడంతో చంద్రబాబు రోడ్‌షో విజయవంతంగా సాగింది.



అభిమాన సాగరం : విక్టరీ సింబల్ చూపుతున్న మహిళ.. ఆనందంగా చూస్తున్న మహిళలు.. పువ్వులతో అభిమాని..

మీ పథకాలు సూపర్ : పథకాల పోస్టర్లతో మహిళలు



నువ్వు రావాలయ్యా : కాకినాడ చంద్రబాబు రోడ్ షోలో అభిమానం



వేమగిరి సమీపంలో ఎన్‌హెచ్ పక్కన ప్రధాని సభ కోసం చేస్తున్న ఏర్పాట్లు

రేపు ప్రధాని మోదీ రాక

- రాజమహేంద్రవరం శివారు వేమగిరిలో విజయశంఖారావం
- ఎన్నికల సభకు హాజరుకానున్న చంద్రబాబు, పవన్, పురందేశ్వరి
- హైవే వద్ద టీడీపీ మహానాడు జరిగిన ప్రాంతంలోనే ఏర్పాట్లు
- గోదావరి జిల్లాల నుంచి 2 లక్షల మంది వస్తారని అంచనా
- ఎస్‌పీజీ సూచనల ప్రకారం భద్రతా ఏర్పాట్లు.. ట్రాఫిక్ మళ్లింపు

రాజమహేంద్రవరం, మే 4 (ఆంధ్రజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్రమోదీ సోమవారం రాజమహేంద్రవరం రానున్నారు. కూటమి భాగస్వాములుగా ఉన్న టీడీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, జనసేన అధి నేత పవన్‌కల్యాణ్ కూడా రానున్నారు. రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి హాజరవుతారు. విజయ శంఖారావం పేరుతో నిర్వహించే ఈ సభ ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. అడిషనల్ డీజీ అతుల్‌సింగ్ ఆధ్వర్యంలో పోలీసు భద్రతా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎస్‌పీజీ అధికారుల సూచనల మేరకు సభ వద్ద భద్రతాపరమైన చర్యలు చేపట్టారు. ఆదివారం ఉదయానికి మొత్తం సభ ప్రాంగమంతా ఎస్‌పీజీకి అప్పగించాలనే ఆదేశాలు ఉండడంతో చకచకా ఏర్పాట్లు చేస్తున్నారు. ఏలూరు రేంజ్ ఐజీ జీవీజీ అశోక్‌కుమార్, తూర్పుగోదావరి ఎస్పీ జగదీశ్ భద్రతా ఏర్పాట్లను చూస్తున్నారు. నలుగురు అడిషనల్ ఎస్పీలు, 8 మంది డీఎస్పీలతోసహా మొత్తం 2,347 మంది పోలీస్ సిబ్బందిని ప్రధాని బందోబస్తుకు వినియోగిస్తున్నారు. ఇప్పటికే కేంద్ర బలగాలు కూడా మోహరించాయి. ఎక్కడికక్కడ చెక్‌పోస్టులను ఏర్పాటుచేసి వాహన తనిఖీలను ముమ్మరం చేశారు. ట్రాఫిక్ మళ్లింపును గమనించుకుంటూ వాహనదారులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ జగదీశ్ సూచించారు. 6వ తేదీన ఉదయం 6గంటల నుంచి ట్రాఫిక్ ఆంక్షలు అమలులోకి వస్తాయన్నారు. అలాగే ప్రధాని మోదీ కాన్వాయ్ వెళ్లే మార్గాన్ని కొత్తగా ఏర్పాటుచేస్తున్నారు. హెలిపాడ్‌లో నేతలు కాన్వాయ్‌లో జాతీయ రహదారి మీదుగా మంతెన సత్యనారాయణరాజు ఆశ్రమానికి వెళ్లే రోడ్డుకు చేరుకుంటారు. ఈ మార్గంలో ఇబ్బందిలేకుండా ఇప్పటికే జాతీయ రహదారిపై డివైడర్‌ని తొలగించారు. సభా స్థలికి చేరుకోవడానికి ఓ ప్రైవేటు వ్యక్తి పొలంలో రహదారిని ఏర్పాటుచేస్తున్నారు. ఈ మార్గంలో కాన్వాయ్ సభా ప్రాంగణానికి చేరుకుంటుంది. ఇక హోరుగాలి, వాన వచ్చినా కూడా చెక్కుచెదరని విధంగా సభా ప్రాంగణం ఏర్పాటుచేశారు. వేదిక ముందు 50 వేల మంది, ప్రాంగణంలో మరో 50 వేల ముందు కూర్చోవడానికి కుర్చీలు వేశారు. మొత్తం రెండు లక్షల మంది హాజరవుతారని అంచనా. బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి ఇక్కడ ఎంపీ బరిలో ఉండగా, నర్సాపురం లోక్‌సభలో కూటమి తరఫున బీజేపీ అభ్యర్థి భూపతిరాజు వర్మ పోటీ చేస్తున్నారు. అనపర్తిలో నల్లమిల్లి రామకృష్ణారెడ్డి బీజేపీ అభ్యర్థిగా రంగంలో ఉన్నారు. వీరితోపాటు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల గెలుపుకోసం ప్రధాని మోదీ ఇక్కడకు వస్తున్నారు. గోదావరి జిల్లాల పరిధిలో సభ కోసం జనం తరలి రానున్నారు. గత ఏడాది వేమగిరిలో టీడీపీ మహానాడు నిర్వహించిన బహిరంగ సభ ప్రాంతంలోనే ఈ ఏర్పాట్లు చేస్తున్నారు. కాగా ప్రధాని పాల్గొనే సభ వేదికపై మొత్తం 44 మంది ఆశీనులయ్యేటట్టు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధానమంత్రి మోదీ, టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలుతోపాటు, కాకినాడ, అమలాపురం, నర్సాపురం, ఏలూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థులతోపాటు టీడీపీ, జనసేన, బీజేపీ ముఖ్య నేతలకు కూడా అవకాశం ఉందని బీజేపీ ప్రోగ్రామ్ ఇన్‌చార్జి కాశీ విశ్వనాథ్‌రాజు తెలిపారు.

ప్రధానమంత్రి రాక ఇలా..

ప్రధాని మోదీ చత్తీస్‌గఢ్ నుంచి ప్రత్యేక విమానంలో సోమవారం మధ్యాహ్నం 2.55 గంటలకు మధురపూడి విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో సభాస్థలికి చేరుకుంటారు. 3.30 గంటలకు సభావేదిక మీదకు వస్తారు. 4.30 గంటలకు ఆయన ప్రసంగం ముగిస్తారు. ఆయన కోసం ప్రత్యేకంగా గ్రీన్‌రూమ్‌తోపాటు పలు సౌకర్యాలు ఏర్పాటుచేస్తున్నారు. ప్రధాని పయనించే హెలికాప్టర్ శనివారం సాయంకాలం ట్రయల్ రన్ వేసింది.

ఉద్యోగుల కోసం పోస్టల్ బ్యాలెట్ 9వ పేజీ

నేడు హీరో సాయిధరమ్‌తేజ్ రోడ్‌షో 9వ పేజీ

పట్టురైతుల సమస్యలు పరిష్కరిస్తాం
జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు 3వ పేజీ

రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్‌కు కూటమి కృషి

- ప్రత్తిపాడు కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభ రాజా



ప్రత్తిపాడులో సత్యప్రభ సమక్షంలో టీడీపీలో చేరుతున్న బీబీ పట్నానికి చెందిన వైసీపీ కార్యకర్తలు

ప్రత్తిపాడు, మే 4: టీడీపీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్, ప్రధాని నరేంద్రమోదీ సారథ్యంలో కూటమి రాష్ట్ర ప్రజల బంగారు భవిష్యత్‌కు అనేక సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనుందని కూటమి ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపులసత్యప్రభరాజా తెలిపారు. ప్రత్తిపాడుటీడీపీ కార్యాలయంవద్ద శనివారం నియోజకవర్గంలో బీబీ పట్నం గ్రామానికి చెందిన 40 కుటుంబాల వారు వైసీపీని వీడి సత్యప్రభ సమక్షంలో టీడీపీలో చేరారు. టీడీపీ నాయకులు నల్లమిల్లి రవిశంకర్ ఆధ్వర్యంలో బోడపాటి సతీష్, బోడపాటి నాగు, బోడపాటి దుర్గాప్రసాద్, ద్రాక్షారపు నాగేంద్ర, చిన నాగేంద్ర, అడ్డాల బరపయ్య, జల్లు దుర్గాప్రసాద్, నవీన్, గెడ్డం రాజబాబు, గండేపల్లి సతీష్, మాకిరెడ్డి శ్రీను, సిరిపురపు గణేష్, సిరిపురపు దుర్గాప్రసాద్, ఎం.దుర్గాప్రసాద్, ఎస్.లోవరాజు తదితరులు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. వీరందరికీ టీడీపీ కండువాలు వేసి ఆమె పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ కూటమి మేనిఫెస్టో, సూపర్‌సిక్స్ పథకాలు, రాష్ట్ర ప్రజల భవిష్యత్‌కు బంగారు బాట వేయనున్నాయన్నారు. ప్రత్తిపాడు మండలం వెంకటనగరం, తోటపల్లి గ్రామాల్లో సత్యప్రభ తనయుడు సాయితర్షిత్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక టీడీపీ నాయకులు రోమాల అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ కోరాపు, కురందాసు అప్పలరాజు తదితర నాయకులతో కలిసి రెండు గ్రామాల్లో ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు సత్యప్రభ, ఉదయ శ్రీనివాస్‌లను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. తన తండ్రి దివంగత నేత వరుపులరాజా ఆశయసాధనకు నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలు తన తల్లి సత్యప్రభను ఆశీర్వదించాలని కోరారు. సత్యప్రభ ఆడపడుచు కల్పన చింతలూరులో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ నాయకులు జింకల తాతారావు, పోల్నాటి భగవాన్ తదితరులతో కలిసి ఆమె గ్రామంలో సత్యప్రభను గెలిపించాలని కోరుతూ టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలు పంపిణీ చేశారు. భారీఎత్తున టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

300 కుటుంబాలు టీడీపీలో చేరిక

రౌతులపూడి, మే 4: రౌతులపూడి మండలం లచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన 200 వైసీపీ కుటుంబాలవారు టీడీపీలో చేరారు. వైసీపీ నేత చిట్రా రెడ్డితోపాటు వారంతా ప్రత్తిపాడు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సత్యప్రభ సమక్షంలో టీడీపీలో చేరగా ఆమె పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీబీపట్నం గ్రామానికి చెందిన 40 కుటుంబాలు టీడీపీ నేత నల్లమల్లి రవిశంకర్ ఆధ్వర్యంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు.



రౌతులపూడిలో కార్యకర్తలను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న సత్యప్రభ

మండలంలోని గిడజాం గ్రామంలో టీడీపీ, జనసేన కూటమి అభ్యర్థులు ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్, ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. సూపర్ సిక్స్ పథకాలపై ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందజేశారు.



ప్రత్తిపాడు మండలం వెంకటనగరంలో కరపత్రాలు అందజేస్తున్న సత్యప్రభ తనయుడు సాయితర్షిత్

వృద్ధులు, వికలాంగుల కోసం ఎన్నికల సంఘం కొత్త సదుపాయం

ఓట్ ఫ్రమ్ హోమ్..

పెద్దాపురం, మే 4 : ఓట్ ఫ్రమ్ హోమ్ మీరు వినే ఉంటారు. గత కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో కేంద్ర ఎన్నికల సంఘం దీనిని ప్రవేశపెట్టింది. గత సంవత్సరం తెలంగాణలో కూడా హోమ్ ఓటింగ్ నిర్వహించారు. ఈనెల 13న ఎన్నికలు జరగబోతున్నాయి. అందువల్ల ఈనెల 6 నుంచి 8 లోపు ముగించాలని ఎన్నికల అధికారులు ఆదేశాలు జారీచేశారు.

హోమ్ ఓటింగ్ అంటే..

హోమ్ ఓటింగ్ అంటే ఇంటి నుంచే ఓటు వేయడం. 80 ఏళ్ల దాటిన వారు, దివ్యాంగులు ఇంటి నుంచే బ్యాలెట్ విధానంలో ఓటు వేయవచ్చు. దివ్యాంగుల్లో 40 శాతం వైకల్యం ఉన్నవారు ఈ సదుపాయం పొందవచ్చు. ఈ విధానంలో వేసే ఓటు బ్యాలెట్ బాక్సుల్లో ఉంటుంది. జూన్ 4న కౌంటింగ్ రోజు ఈ ఓట్లను కూడా లెక్కిస్తారు.

అర్హులు వీరే...

ఓట్ ఫ్రమ్ హోమ్‌కు ముందుగా 12 డి ఫారమ్‌ను సమర్పించాలి. ఈ ఫారం సమర్పించినవారు మాత్రమే ఇలా ఓటు వేయడానికి అనుమతి ఉంటుంది. దరఖాస్తు చేసుకున్నవారి ఇంటికే ఎన్నికల సిబ్బంది వస్తారు. వచ్చే ముందు సమాచారం ఇస్తారు. ఆ రోజున ఓటు వేయాలనుకునేవారు అందుబాటులో ఉండాలి. ఎన్నికల సిబ్బంది తమతో బ్యాలెట్ బాక్సును తీసుకువస్తారు. అందులో ఓటు వేయవచ్చు. ఓటు ఎవరికి వేశామన్నది ఇతరులకు తెలిసే అవకాశం ఉండదు. మన ఇంటికి గెజిటెడ్ ఆఫీసర్, అసిస్టెంట్ అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది వస్తారు. ఈ టీమ్ వచ్చినప్పుడు మీరు ఇంట్లో లేకపోతే, మరో రోజు కూడా ఇంటికి వస్తారు. అయినప్పటికీ మొదటిసారి వచ్చినప్పుడే ఓటు వేసేలా ప్లాన్ చేసుకోవడం మంచిది.

'రంప' అభ్యర్థులకు ఎన్నిక(ల)ష్టాలో

(రంపచోడవరం): రంపచోడవరం మన్యం నియోజకవర్గ అభ్యర్థులకు ఇక్కడి భౌగోళిక పరిస్థితులు భారంగా మారాయి. రాష్ట్రంలో అత్యధిక విస్తీర్ణంతో ఈ నియోజకవర్గం 6,430 చ.కిలో మీటర్లలో విస్తరించింది. 11 మండలాలు, 832 గ్రామాలుగా ఈ నియోజకవర్గం ఉంది. అల్లూరి సీతారామరాజు జిల్లా 12,253 చదరపు కిలోమీటర్లలో విస్తరించి ఉండగా, అందులో ఉన్న పాడేరు, అరకు వ్యాలీ, రంపచోడవరం అసెంబ్లీ సెగ్మెంట్లు ఉన్నాయి. వాటిలో ఒక్క రంపచోడవరం నియోజకవర్గమే 6,430 చ.కి.మీటర్లలో విస్తరించగా, తక్కిన పాడేరు, అరకు వ్యాలీ సెగ్మెంట్లు రెండూ కలిపి 5,823 చ.కి.మీటర్లలో విస్తరించి ఉన్నాయి. రంపచోడవరం నియోజకవర్గంలోని ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఈ పరిస్థితులు అత్యంత భారంగా పరిణమించాయి. ఆయా అభ్యర్థులు ఈ నియోజకవర్గం మొత్తాన్ని చుట్టి రావాలంటే ఏడాది కాలమే పడుతుంది. కనీసం నియోజకవర్గంలోని మొత్తం 186 పంచాయతీలను కూడా పర్యటించలేని పరిస్థితులు ఉన్నాయి. దీంతో ఇక్కడి అభ్యర్థులు రోడ్ షోలతోనూ, ర్యాలీలతోనే సరిపెట్టుకుంటున్నారు. ఇవి కూడా చాలా వరకూ మండల కేంద్రాలు, సమీపంలోని పంచాయతీల కేంద్రాలను దాటి అభ్యర్థులు వెళ్లలేని పరిస్థితి. ముఖ్యంగా తెలుగుదేశం, వైసీపీ అభ్యర్థుల కంటే, సీపీఎం అభ్యర్థి పర్యటించిన ప్రాంతాలే ఎక్కువగా ఉన్నాయి. దీంతో ఆయా మండలాల నాయకులపైనే ఆయా పార్టీలు ఆధారపడి ప్రచారాన్ని సాగిస్తున్నాయి.



అతని ఫోన్ కోసం వెయిటింగ్



ఉప్పలగుప్తం, మే 4: కోనసీమలో ఎన్నికల బెట్టింగ్ రాయుళ్లంతా ఇప్పుడు అతని ఫోన్‌కాల్ కోసం వెయిటింగ్‌లో ఉన్నారు. సిద్ధమేనా అని రెచ్చగొట్టిన అతని ఫోన్ కోసం ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. ఇంతకీ అసలు కథ ఏమిటంటారా?? 2019 సార్వత్రిక ఎన్నికల్లో రాయలసీమకు చెందిన ఒక వ్యక్తి జగన్ ముఖ్యమంత్రి పీఠమెక్కుతారని రూ.50లక్షలు బెట్టింగ్ అంటూ ఇతర పార్టీల్లోని ఎక్కువ మందికి ఫోన్లు చేశాడు. దానికి టీడీపీలోని పలువురు యువకులు స్పందించారు. బెట్టింగ్‌లో పాల్గొని పరాజయం పాలయ్యారు. ఈ ఎన్నికల్లోనూ సీన్ రిపీటయ్యింది. పది రోజుల క్రితం అదే వ్యక్తి నుంచి బెట్టింగ్‌కు సిద్ధమా అంటూ ఫోన్ కాల్స్ వచ్చాయి. జగన్ ఓటమి ఖాయమంటూ పందెం కాసేందుకు యువకులు రెడీ అయ్యారు. గతంలో మాదిరిగానే తమ అంగీకారాన్ని ఫోన్లో తెలిపారు. పందెం ఓకే చేసుకునేందుకు ఎంతో ఆత్రంగా ఎదురు చూస్తున్నారు. అయితే అవతలి వ్యక్తి నుంచి స్పందన లేకపోవడంతో అతనికి పరిస్థితి అర్థమై ఉంటుందని కూటమిలోని యువకులు గుసగుసలాడుకుంటున్నారు. ఇప్పుడీ బెట్టింగ్ వ్యవహారం వైరల్ కావడంతో వైసీపీ శ్రేణుల్లో నిరుత్సాహం చోటు చేసుకుందని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.



కత్తి వేలాడుతోంది..!

ఉద్యోగులు నిబంధనలు అతిక్రమిస్తే వేటే

మండపేట, మే 4: ఎన్నికల కోడ్ అమలులో ఉంది. చాలా నిబంధనలు కూడా అమలులోకి వచ్చాయి. ముఖ్యంగా ప్రభుత్వ ఉద్యోగులపై పూర్తి నిఘా ఉంటుంది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఎన్నికల సంఘం వారిపై కఠినమైన చర్యలు తీసుకునేందుకు వెనుకాడదు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పకడ్బందీగా అమలు చేయటంలో భాగంగా ప్రతి నియోజకవర్గంలో ఎన్నికల సంఘం కట్టుదిట్టమైన ఏర్పాట్లను చేసింది. వీడియో సర్వైలెన్స్, స్టాటిస్టికల్ సర్వైలెన్స్ బృందాలను ఏర్పాటు చేశారు. రాజకీయ పార్టీల ప్రచార సమయంలో వీడియో రికార్డింగ్ చేయిస్తుంది. అలా చేసిన రికార్డింగ్‌ను పరిశీలన బృందం అధికారులు వీక్షిస్తుంటారు. ఎవరైనా ప్రభుత్వ అధికారులు సిబ్బంది ప్రచారంలో పాల్గొన్నట్టు గమనిస్తే ఎన్నికల సంఘానికి నివేదిస్తారు. ఎన్నికల సంఘం ఆదేశాలతో సంబంధిత ఉద్యోగిపై వేటు వేయటం లేదా శాఖాపరమైన చర్యలు తీసుకుంటారు. అదే విధంగా సామాజిక మాధ్యమాలలో సైతం మీడియా మానిటరింగ్ బృందం ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతోంది. పార్టీలకు అనుకులంగా లేక ప్రతికూలంగా పోస్టులు పెట్టినా ఎన్నికల సంఘం చర్యలకు బాధ్యులు కావాల్సి వస్తుంది. ఉద్యోగులు ఏ రాజకీయ పార్టీకి కొమ్ముకాస్తున్నట్టు ఆరోపణలు ఉండి ఆధారాలు లభిస్తే అలాంటి వారిపై చర్యలు తప్పవు. కేవలం ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు తమకు కేటాయించిన బాధ్యతలు మినహాయించి హద్దులు దాటితే అలాంటివారిపై వేటు పడక తప్పదు.

ప్రభుత్వ ఉద్యోగులు పార్టీ ప్రచారాల్లో పాల్గొనరాదు. పార్టీల కండువాలు కప్పుకోవటం నిషేధం, సామాజిక మాధ్యమాల్లో పార్టీలకు అనుకూలంగా పోస్టులు పెట్టకూడదు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఫలానా పార్టీకి ఓటు వేయాలనే సూచనలు చేయకుడదు. పార్టీల ఎన్నికల ప్రచార సభల్లో ఉద్యోగులెవరు పాల్గొనరాదు. ఓటర్లను ప్రభావితం చేసేలా ఎలాంటి పనులు చేపట్టకూడదు. ఆధారాలు లభిస్తే చర్యలు తప్పవు. ఎన్నికల వేళ ఉద్యోగులకు కేటాయించిన విధుల్లో తప్ప వేరే వాటిలో వేలుపెడితే అలాంటి వారిపై చర్యలు తప్పవు.

88 ఏళ్ల వయసులోనూ ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న కేతా మాణిక్యం

కె.గంగవరం, మే 4: మండుటెండను, వృద్ధాప్యాన్ని లెక్కచేయకుండా తన అభిమానాన్ని చాటుకుంటూ గోదావరి దాటి వచ్చి రామచంద్రపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి సుభాష్ విజయానికి ప్రచారం చేస్తుందో వృద్ధురాలు. అమలాపురానికి చెందిన 88ఏళ్ల కేతా మాణిక్యం రామచంద్రపురం కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్‌కు వీరాభిమాని. ఎప్పుడో ఆమె కుటుంబానికి చేసిన మేలును గుర్తుంచుకుని ఇప్పుడు తన అభిమానాన్ని చాటుకోవడానికి వృద్ధాప్యాన్ని, మండుటెండను పక్కనపెట్టింది. గోదావరి దాటుకుని వచ్చి కోటిపల్లి గ్రామంలో ఇంటింటికి తిరిగి సుభాష్‌ను గెలిపించాలని ఓట్లు అభ్యర్థించింది. ఈవయస్సులో, ఈ ఎండల్లో వృద్ధురాలు చేస్తున్న ప్రచారాన్ని చూసిన ప్రజలు ఆశ్చర్యపోతున్నారు.

వ్యవసాయ పనుల ఎఫెక్ట్

రైతులు, వ్యవసాయ కూలీల కోసం సాయంత్రం వరకు అభ్యర్థుల నిరీక్షణ



మండపేట మండలంలో కోతలు కోస్తున్న వ్యవసాయ కూలీలు

మండపేట, మే 4: ఈనెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి ప్రచారం నిర్వహించే ప్రధాన పార్టీల అభ్యర్థులకు దాళ్వా వ్యవసాయ పనులు ఎఫెక్ట్ గట్టిగానే ఉంది. గ్రామాల్లో ప్రజలు వరి కోతలు ధాన్యం మాసుళ్లలో ఉండటం వేకువజామున వెళ్లి సాయంత్రం ఇంటికి తిరిగి రావటంతో అభ్యర్థులు సాయంత్రం వేళ ప్రచారం చేసుకుంటున్నారు. వ్యవసాయదారులు పనులకు వెళ్లి తిరిగి వచ్చిన తర్వాత వాళ్ల ఇంటికి వెళ్లి ఓట్లు అభ్యర్థిస్తున్నారు. ముఖ్యంగా మండపేట, రామచంద్రపురం నియోజకవర్గాలలో వ్యవసాయ పనులు ముమ్మరంగా జరుగుతుండటంతో ఆ ప్రభావం ఇక్కడ ప్రచారంలో కనిపిస్తోంది. మరోపక్క అభ్యర్థులను ఉష్ణోగ్రతలు భయపెడుతున్నాయి. అయితే ఎండలను లెక్క చేయకుండా గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు ముందుకు కదులుతున్నారు. ఇక ప్రచారంలో పాల్గొనే వారికి చల్లటి మజ్జిగ, మంచినీళ్లతో పాటు శీతల పానీయాలు ఇచ్చి వచ్చిన వారి దాహార్తిని తీరుస్తున్నారు. మొత్తం మీద మేలో ఎన్నికలు అటు అభ్యర్థులకు ఇటు ప్రచారం కోసం వెళ్లే వారికి అగ్ని పరీక్షని చెప్పక తప్పదు.

బహిష్కరిస్తే..రీపోలింగ్ ఉండదు

సామర్లకోట, మే 4: ఏ కారణం చేతనైనా పోలింగ్ ప్రారంభం కావడం ఆలస్యం అయితే పోలింగ్ సమయాన్ని పెంచరు. నిర్ణీత సమయానికి క్యూలైన్లలో ఉన్నవారికి ఓటు వేసేందుకు అనుమతిస్తారు. ఎంత రాత్రైనా సరే వారంతా ఓటు వేసే వరకూ పోలింగ్ ప్రక్రియకు అనుమతిస్తారు. పోలింగ్ కేంద్రంలో గాని, కేంద్రానికి 100 మీటర్ల పరిధిలో గానీ అభ్యర్థితో బాటు ఏ వ్యక్తీ కూడా ఫలానా గుర్తు వ్యక్తికి ఓటు వేయాలని ప్రచారం చేయడం శిక్షార్హం. ప్రజాప్రాతినిధ్య చట్టం 1951, సెక్షన్ 130 ప్రకారం నేరం. పోలింగ్ కేంద్రాల పరిధిలో ఏమైనా కారణాలతో ఓటింగ్‌ను బహిష్కరిస్తే రీపోలింగ్ నిర్వహించరు. పోలింగ్ కేంద్రంలోకి వెళ్లడానికి గన్‌మెన్‌కు అనుమతి లేదు. ఒక వేళ ఓటు వేసేందుకు గన్‌మెన్ వస్తే తన ఆయుధాన్ని బయట ఉన్న పోలీసుల వద్ద ఉంచి ఓటు వేసి తిరిగి వచ్చి తన ఆయుధాన్ని తీసుకోవాలి. ఓటు వేసే సమయంలో ఫొటోలు తీయడం, వీడియో చిత్రీకరణ నేరం. ఇది రహస్య ఓటింగ్‌కు భంగం కలిగిస్తుంది.



మధురపూడి విమానాశ్రయం

మధురపూడి విమానాశ్రయం

ఉభయగోదావరి జిల్లాలకు తలమానికంగా ఉన్న రాజమహేంద్రవరం విమానాశ్రయం రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం మధురపూడిలో ఉంది. ఇక్కడ నుంచి హైదరాబాద్, బెంగళూరు, దేశంలో వివిధ ప్రాంతాలకు విమాన సర్వీసులు ఉన్నాయి. నిత్యం వందలాది మంది ప్రయాణికులు గమ్యస్థానాలకు చేరుతున్నారు..

రాజానగరం నియోజకవర్గం

విద్య, వ్యాపార, ఆధ్యాత్మిక కేంద్రం



రాజానగరం నియోజకవర్గానికి ఎన్నో విశిష్టతలు ఉన్నాయి. 2009లో నియోజకవర్గాల పునఃవ్యవస్థీకరణలో భాగంగా రాజానగరం నియోజకవర్గం ఏర్పడింది. అంతకుందు 1952 నుంచి 2009 వరకు ఇది బూరుగుపూడి నియోజకవర్గంగా ఉండేది. కోరుకొండలో 1000 ఏళ్ల చారిత్రాత్మక లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం ఉంది. కాపవరం గ్రామంలో 1వ శతాబ్దం నాటి బౌద్ధ క్షేత్రం ఉంది. రాజానగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామం పక్షుల వలస కేంద్రంగా మారింది. రాజానగరం మండలం పుణ్యక్షేత్రం గ్రామం పక్షుల వలస కేంద్రంగా మారింది. రాజమహేంద్రవరం విమానాశ్రయం కోరుకొండ మధురుపూడి గ్రామంలో ఉంది. అదే విధంగా రాజానగరం నియోజకవర్గాన్ని 3 ప్రాంతాలుగా పిలుస్తారు. రాజానగరం మండలాన్ని చాగల్నాడు ప్రాంతంగా, సీతానగరం ప్రాంతంగా ఏటిగట్టు ప్రాంతం అంటారు. కోరుకొండ ప్రాంతాన్ని ఏజెన్సీకి ముఖ ద్వారంగా మెట్ట ప్రాంతంగా పిలుస్తారు. సీతానగరం మండలం పచ్చని పంట పొలాలు, చెరుకు తోటలు ఉంటే రాజానగరం మండలంలో వివిధ రకాల ఫలవృక్షాలు, పండ్లకు ప్రసిద్ధికి. అదే విధంగా కోరుకొండ మెట్ట ప్రాంతం వరి, మామిడి, జీడిమామిడికి ప్రసిద్ధి. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈ నియోజకవర్గంలోనే ఉంది. రాష్ట్రంలో నెంబర్ వన్ ఇసుక సీతానగరం మండలం వంగలపూడి రేవులో లభిస్తుంది. అదే విధంగా ఈ నియోజకవర్గంలో అనేక ప్రైవేట్ విద్యాసంస్థలు, ఏజెన్సీ గ్రామాలు, హోల్‌సేల్ పండ్ల వ్యాపారాలకు ప్రసిద్ధి చెందింది.

● (కోరుకొండ)

లక్ష్మీనరసింహుని ఆలయం



1000 సంవత్సరాలకు పైగా చారిత్రక నేపథ్యం ఉన్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం రాజానగరం నియోజకవర్గంలో ఉంది. ఇక్కడ స్వామి వారి కొండపై స్వయంభుగా 13వ శతాబ్దంలో వెలిసారు. కోరిన కోర్కెలు తీర్చేస్వామిగా వేలాది ఎకరాల భూమి గల భూస్వామిగా శ్రీ నరసింహ స్వామికి ఘనమైన చరిత్ర ఉంది.



వలస పక్షుల విడిది కేంద్రం

ఈ నియోజకవర్గంలో పుణ్యక్షేత్రం గ్రామం వలస పక్షుల కేంద్రంగా ఉంది. సైబీరియన్ వలస పక్షుల విడిది కేంద్రంగా ఉంది. జూన్, జూలై లో ఇక్కడకు వచ్చే పక్షులు ఇక్కడే గుడ్లుపెట్టి పొదిగి డిసెంబర్‌లో తిరిగి వెళతాయి. ఈ వలస పక్షులను ఈ గ్రామంలో పుట్టింటికి వచ్చే ఆడబిడ్డగా జాగ్రత్తగా చూసుకుంటారు.రాజమహేంద్రవరానికి ఈ గ్రామం 7 కిలోమీటర్ల దూరంలో ఉంది.



పండ్ల మార్కెట్

రాజానగరం మండలంలో సుమారు 2 వేల హెక్టార్లలో అటవీ ప్రాంతం ఉంది. లాలాచెరువులో ఏపీ ఫారెస్ట్ అకాడమీ ఉంది. ఇక్కడ మామిడి, జీడిమామిడి సీతాఫలం, నిమ్మ, నారింజ, సపోట, బత్తాయి వంటి అనేక రకాల సీజనల్ పండ్లు పుష్కలంగా లభిస్తాయి. సుమారు 5 వేల హెక్టార్లలో పండ్ల తోటలు ఉన్నాయి. ఈ నేపథ్యంలోనే దివాన్ చెరువు హోల్‌సేల్ పండ్ల వ్యాపారానికి కేంద్రంగా మారింది. ఇక్కడ పండే సీతాఫలాలకు దేశ రాజధాని ఢిల్లీలో మంచి డిమాండ్ ఉంది.

బూరుగుపూడి నుంచి..

2009 నియోజకవర్గ పునర్వ్యవస్థీకరణకు ముందు ఈ నియోజకవర్గాన్ని బూరుగుపూడి నియోజకవర్గంగా పిలిచేవారు. అప్పట్లో బూరుగుపూడి నియోజకవర్గంలో కోరుకొండ, సీతానగరం, గోకవరం మండలాలు ఉండేవి. రాజానగరం మండలం కడియం నియోజకవర్గంలో ఉండేది. మద్రాసు ఉమ్మడి రాష్ట్రంలో ఉండగా 1952లో బూరుగుపూడి నియోజకవర్గం ఏర్పడింది. మొదటిసారి ఎమ్మెల్యేగా సీతానగరం మండలం వంగలపూడి గ్రామానికి చెందిన నీరు కొండ వెంకటరామారావు కృషికా లోక్‌పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఎంపికయ్యారు. అప్పట్లో ఆయన వ్యవసాయ శాఖ సహాయ మంత్రిగా పని చేశారు. తదుపరి 1956లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడింది. ఆ తర్వాత 1957లో ఏర్పడిన శాసన సభకు ద్విసభ్య నియోజకవర్గంగా బూరుగుపూడి, కోరుకొండ నియోజకవర్గాలు ఉండేవి. బత్తిన సుబ్బారావు కోరుకొండ నుంచి ఇండిపెండెంట్‌గాను, నీరుకొండ వెంకట రామారావు సతీమణి నీరుకొండ వెంకటరత్నమ్మ కృషికా లోక్ పార్టీ తరపున ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో వ్యవసాయ శాఖ సహాయ మంత్రిగా ఉన్న నీరుకొండ వెంకట రామారావు కృషికా లోక్ పార్టీ అకాలమరణం చెందడంతో ఏకగ్రీవంగా 1957లో ఆయన భార్య నీరుకొండ వెంకటరత్నం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 1962లో బత్తిన సుబ్బారావు కాంగ్రెస్ అభ్యర్థిగా బూరుగుపూడి నియోజకవర్గాన్ని, కాంద్రు వీరన్న కోరుకొండ నియోజకవర్గం(కాంగ్రెస్) ఇద్దరు సభ్యులు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. 1967లో కడియం నియోజకవర్గం ఏర్పడింది. త్రిసభ్య నియోజకవర్గాలు రద్దు అయ్యాయి. బూరుగుపూడి నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా కాంద్రు వీరన్న మరోసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. 1972లో కోరుకొండ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కోర్పు రామచంద్రరావు కాంగ్రెస్ అభ్యర్థిగా (అప్పట్లో కాంగ్రెస్ పార్టీ గుర్తు ఆవుదూడ ఉండేది) విజయం సాధించారు. 1978లో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలిపోయింది. ఇందిరా కాంగ్రెస్ హస్తం గుర్తుపై రాజానగరం మండలం దివాన్‌చెరువు గ్రామానికి చెందిన వద్రే పద్మరాజు ఇందిరా కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. తదుపరి 1983లో టీడీపీ ఆవిర్భావం జరిగి బూరుగుపూడి నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పెందుర్తి సాంబశివరావు విజయం సాధించారు. 1985లో మధ్యంతర ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నికల్లో తిరిగి పెందుర్తి సాంబశివరావు టీడీపీ ఎమ్మెల్యేగా గెలిచారు. 1989లో కోరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామానికి చెందిన బదిరెడ్డి అప్పన్నదొర కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1994లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కోరుకొండ మండలం రాఘవాపురం గ్రామానికి చెందిన కోర్పు వెంకట రామకృష్ణ టీడీపీ ఎమ్మెల్యేగా గెలుపొందారు. 1999లో కోర్పు వెంకట రామకృష్ణ సతీమణి కోర్పు అచ్చిమాంబ టీడీపీ తరుపున ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2004లో కాకినాడకు చెందిన చిట్టూరి రవీంద్ర కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా బూరుగుపూడి నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. బూరుగుపూడి నియోజకవర్గం కనుమరుగై రాజానగరం నియోజకవర్గం ఆవిర్భవించింది. పూర్వం బూరుగుపూడి నియోజకవర్గంలోని కోరుకొండ, సీతానగరం మండలాలను రాజానగరం నియోజకవర్గంలో కలిపారు. గోకవరం మండలాన్ని జగ్గంపేట నియోజకవర్గంలో కలిపారు.

కాపవరం బౌద్ధ స్థూపం

కోరుకొండ మండలం కాపవరం గ్రామంలో గల పాండవుల కొండ 1వ శతాబ్దం నాటి కొండ. బౌద్ధ స్థూపాల్లో ఆరామాలు ఉన్నాయి. ఇది కేంద్ర పురావస్తు పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో ఉంది. ఇది పర్యాటక ప్రాంతంగా ఉంది.

రియల్ ఎస్టేట్ కేంద్రంగా..

నియోజకవర్గం రాజమహేంద్రవరానికి చేరువలో ఉండటం వల్ల ఇక్కడ రియల్‌ఎస్టేట్ వ్యాపారం బాగా విస్తరించింది. పెద్ద పెద్ద విస్తీర్ణంలో లేఅవుట్లు వేస్తున్నారు. ఈ కారణంగానే నియోజకవర్గంలోని 11 గ్రామపంచాయతీలను రాజమహేంద్రవం నగర పాలకసంస్థలో విలీనం చేశారని చెప్పవచ్చు.

ఎడ్యుకేషనల్ హబ్



రాజానగరం నియోజకవర్గం ఎడ్యుకేషన్ హబ్‌గా మారింది. తెలుగురాష్ట్రాల్లో అత్యధిక కళాశాలలు కలిగిన ఆదికవి నన్నయ విశ్వ విద్యాలయం ఇక్కడుంది. అనేక ఇంజనీరింగ్, ఫార్మసీ, వైద్యకళాశాలలు, ఇతర ప్రైవేట్ విద్యాసంస్థలు ఈ నియోజకవర్గంలో ఉన్నాయి.



కార్పొరేషన్: ఓటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న ఆర్వో

ఉద్యోగుల కోసం పోస్టల్ బ్యాలెట్

ఓటుహక్కు వినియోగించిన పలువురు

కార్పొరేషన్(కాకినాడ), మే 4: జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ కాకినాడలో ఓటు హక్కు కలిగిన ఉద్యోగుల కోసం శనివారం పోస్టల్ బ్యాలెట్ నిర్వహించారు. పీఆర్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఫెలిసిటేషన్ సెంటర్‌లో ఈ ప్రక్రియ జరిగింది. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను ఎన్నికల సాధారణ పరిశీలకులు ఎస్.గణేష్, సిటీ ఆర్వో జె.వెంకటరావు పర్యవేక్షించారు. 642మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు కొనసాగింది. ఆది, సోమవారాల్లో ఓపీవోలు పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకుంటారన్నారు. ఇతర జిల్లాలో ఓటు ఉండి ఇక్కడ ఎన్నికల విధుల్లో ఉంటూ ఫారం-12 దరఖాస్తు చేసుకుని ఓటర్ల లిస్టులో పేరున్న ఉద్యోగులు 7, 8 తేదీల్లో ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకోవచ్చన్నారు. ఇందుకు సంబంధించి 4వేల మంది ఓటర్లుగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఏఆర్వో చల్లన్నదొర పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌ను పరిశీలించిన కలెక్టర్

సర్పవరం జంక్షన్, మే 4: కాకినాడ రూరల్ ఏపీఎస్పీ జడ్పీ హైస్కూల్లో పోలింగ్ సిబ్బంది కోసం శనివారం ఏర్పాటు చేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను కలెక్టర్ నివాస్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో 18,715 మంది ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకునేందుకు 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేశామన్నారు. హోంఓటింగ్ విధానం ద్వారా జిల్లాలో ఉన్న 621 మంది ఓటుహక్కు వినియోగించుకునేలా ఏర్పాటు చేశామన్నారు. అనంతరం తిమ్మాపురం అచ్చంపేట అక్నూఎంఎస్ఎన్ పీజీ క్యాంపస్‌లో ఏర్పాటు చేసిన రూరల్ నియోజకవర్గం ఈవీఎం, వీవీ ప్యాట్స్ కమిషనరింగ్ ప్రక్రియను పరిశీలించి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఆర్వో ఇట్ల కిషోర్, జిల్లా పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి జి.శ్రీనివాసరావు, సహాయ ఆర్వో బి.విజయప్రసాద్ పాల్గొన్నారు.

జిల్లాలో పలుచోట్ల పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ

పెద్దాపురం, మే 4: పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్‌ను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ జె.నివాస్ అన్నారు. పెద్దాపురం నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్, హోమ్ ఓటింగ్ ప్రక్రియను ఆయన శనివారం పరిశీలించారు. మహారాణి కళాశాలలో ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూములను కలెక్టర్ పరిశీలించారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కేంద్రంవద్ద పోలింగ్ విధానాన్ని కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప పరిశీలించారు. ఆర్డీవో, రిటర్నింగ్ అధికారి జె.సీతారామారావు పాల్గొన్నారు.

కొత్తపల్లి: మండలంలో శనివారం ప్రారంభించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రారంభమైంది. మూడురోజులపాటు జరిగే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో మండలానికి చెందిన 400మంది ఉపయోగించుకోనున్నారు.

జగ్గంపేట: జగ్గంపేట, గండేపల్లి మండలాల్లో ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న ఓపీవోలకు ఆదివారం పోస్టల్ బ్యాలెట్ నిర్వహిస్తున్నట్టు రిటర్నింగ్ అధికారి తెలిపారు. డిగ్రీ కళాశాలలో వాళ్లంతా ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. గోకవరం, కిర్లంపూడి మండలాలకు చెందిన పోపీవోలు 6న ఓటుహక్కును వినియోగించుకోవాలన్నారు.

పిఠాపురం: పిఠాపురం పట్టణంలో పోస్టల్‌బ్యాలెట్ ఓటింగ్ ప్రశాంతంగా జరిగింది. ఈనెల 6 వరకూ ఈ ఓటింగ్ కొనసాగనుంది. ఓటింగ్ తీరును జేసీ, ఆర్వో రామసుందరరెడ్డి పరిశీలించారు. తొలిరోజు 443మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటుహక్కు వినియోగించుకున్నారు.

ప్రత్తిపాడు: ప్రత్తిపాడు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి జడ్పీ హైస్కూల్‌లో శనివారం నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో 273 ఓట్లు పోలయ్యాయి. ప్రత్తిపాడు, ఏలేశ్వరం, శంఖవరం, రౌతులపూడి మండలాలకు సంబంధించి పీవోలు, ఏపీవోలు 850 మందికి పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రాన్ని నిర్వహించారు.

భూములను లాగేసుకునే చట్టంలా ఉంది

దేశంలో ఎక్కడా లేని యాక్ట్‌ను ఏపీలో అమలు చేయడం దారుణం

న్యాయవాదుల సెమినార్‌లో న్యాయ నిపుణుల ఆందోళన

మండపేట, మే 4: దేశంలో ఎక్కడా అమలులో లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను ఏపీలో అమలు చేయడం దారుణమని, ప్రజల ఆస్తులు, భూములకు భద్రత లేకుండా పోయిందని ప్రముఖ న్యాయవాది బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల ఆస్తులకు సంబంధించిన రికార్డుల పత్రాలను ప్రభుత్వం వద్ద ఉంచుకుని వాటి జిరాక్సు పత్రాలు ప్రజలకు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజా ఆస్తులు ప్రభుత్వ ఆధీనంలో ఉంటే ఇక వాటికి రక్షణ ఎక్కడ ఉంటుందని ప్రశ్నించారు. మండపేట పట్టణంలో శనివారం స్థానిక లయన్స్ క్లబ్‌లో ల్యాండ్ టైటిలింగ్ యాక్టుపై న్యాయవాదులు సెమినార్ న్యాయవాది వేగుళ్ల రామ్మోహన్‌కుమార్ అధ్యక్షతన జరిగింది. సెమినార్‌కు ప్రముఖ న్యాయవాది, బార్ కౌన్సిల్ సభ్యుడు ముప్పాళ్ల సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేశంలో ఎక్కడా అమలు చేయని ల్యాండ్ టైటిల్ యాక్టు విధానం తక్షణమే రద్దు చేయాలని న్యాయవాదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గుజరాత్‌లో మినహా ఈ యాక్టు అమలులో లేదన్నారు. ఇపుడు పథకం ప్రకారం ప్రభుత్వం ఏపీలో అమలు చేస్తుందన్నారు. ఇప్పటివరకు భూహక్కు యాజమాన్యపు హక్కులు న్యాయస్థానం పరిధిలో నిర్ణయించే వారన్నారు. ఇక నుంచి న్యాయస్థానాలకు బదులుగా ప్రభుత్వ రెవెన్యూ శాఖ అధికారులు చేతుల్లోనే ల్యాంట్ టైటిలింగ్ యాక్టు ఉంటుందన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో రైతులు, సామాన్య ప్రజలు కంప్యూటర్‌పై అవగాహన లేని వారు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి దుర్మార్గపు యాక్టును తక్షణమే రద్దు చేయాలని న్యాయవాదులతో సహా ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెవెన్యూ అధికారులు సహకారం ఉంటే చాలు ఆక్రమణదారులు. ల్యాండ్ మాఫియాలకు ఈ యాక్టు ఎంతగానో మేలు చేసే విధంగా ఉంటే హక్కుదారులకు మాత్రం చిక్కులు తెచ్చే విధంగా ఉందన్నారు. ఈ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని న్యాయవాదులు ప్రముఖులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో చట్టం వల్ల కలిగే నష్టాల గురించి ప్రజలకు వివరించే బాధ్యతను అందరూ తీసుకోవాలని నేతలు సూచించారు. సమావేశానికి హాజరైన కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు వైసీపీ తీసుకువచ్చిన ఈ భూహక్కు చట్టాన్ని రద్దుచేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. ఇదే విషయాన్ని తమ అధినేత చంద్రబాబునాయుడు ప్రకటించిన విషయాన్ని వేగుళ్ల గుర్తు చేశారు.



వైసీపీని ఓడిద్దాం..అమరావతిని నిర్మిద్దాం పోస్టర్ల ఆవిష్కరణ

వైసీపీని ఓడిద్దాం అమరావతిని నిర్మిద్దాం పోస్టర్ల విడుదల

మండపేట పట్టణంలో శనివారం న్యాయవాదులు రూపొందించిన వైసీపీని ఓడిద్దాం, అమరావతిని నిర్మిద్దాం వాల్‌పోస్టర్లను న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు, కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జొన్నపల్లి సత్యనారాయణ, న్యాయవాదులు, గుణ్ణం వీరవెంకటసత్యనారాయణ, కోటిపల్లి సాయిరాం, దూళి జయరాజు, కప్పల సునీల్‌కుమార్, చంద్రప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ఈ ఫ్లెక్సీలకు కోడ్ అడ్డు రాదా?

» కాకినాడ నగరంలో యథేచ్ఛగా ఫ్లెక్సీలు » చోద్యం చూస్తున్న అధికారులు

కార్పొరేషన్(కాకినాడ), మే 4: ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వైసీపీ ఫ్లెక్సీలు యథేచ్ఛగా దర్శనమిస్తున్నా అధికారులు చోద్యం చూస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఆగ్రహించి ఎక్కడికక్కడ సస్పెండ్ చేస్తున్న అధికార పార్టీకి మొగ్గు చూపిస్తూ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ప్రతిపక్ష నేతలు ఆరోపిస్తున్నారు. జేఎన్‌టీయూ ఎదురుగా ఐటీఐ పక్కరోడ్డు, టౌన్ రైల్వేస్టేషన్, అశోక్‌నగర్ మరి కొన్ని ప్రాంతాల్లో పెద్ద, పెద్ద ఫ్లెక్సీలు దర్శనమిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటిని తొలగించాలని ప్రతిపక్ష నేతలు కోరుతున్నారు.



అశోక్‌నగర్ పెట్రోల్‌బంక్ ఎదురుగా ఉన్న ఫ్లెక్సీ

సెబ్ దాడుల్లో భారీగా మద్యం, సారా స్వాధీనం

కాకినాడ క్రైం, మే 4: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మార్చి 16 నుంచి ఏప్రిల్ 30 వరకు ఎస్పీ సతీష్‌కుమార్ ఆదేశానుసారం సెబ్ ప్రత్యేకాధికారిణి(అడిషనల్ ఎస్పీ) శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో సెబ్‌అధికారులు జిల్లావ్యాప్తంగా భారీగా మద్యం నాటుసారా అక్రమ రవాణా, నిల్వలకు అడ్డుకట్ట వేశారు. దాడులు నిర్వహించిన మధ్యకాలంలో మొత్తంగా 795 కేసులు నమోదు చేసి 610మంది నిందితులను అరెస్ట్ చేశారు. ఈ కేసుల్లో అక్రమంగా నిల్వ ఉంచిన 6,997 లీటర్ల నాటుసారాను సెబ్ సిబ్బంది స్వాధీనం చేసుకున్నారు. సారా తయారీకి ఉపయోగించే 2,65,600 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న 231 బెల్ట్‌షాపులపై కేసులు నమోదు చేసి 1870 లీటర్ల సుంకం చెల్లించని మద్యాన్ని స్వాధీనపర్చుకుని 232మంది నిందితులను అరెస్ట్ చేసినట్టు శ్రీలక్ష్మి తెలిపారు. సెబ్ అధికారులు, సిబ్బంది జిల్లాలోని 8 ప్రాంతాల్లో విస్తృతంగా సెర్చ్ ఆపరేషన్‌లు, దాడులు, వాహన తనిఖీలు నిర్వహించి 8,192 లీటర్ల అక్రమ మద్యాన్ని స్వాధీనం చేసుకుని 114 కేసులు నమోదు చేసి 124మంది నిందితులను అరెస్ట్ చేశామని, అక్రమంగా తరలిస్తున్న 207.6 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని నలుగురు నిందితులను అరెస్ట్ చేసినట్టు తెలిపారు. పైకేసులతోపాటు అంతర్రాష్ట్ర చెక్‌పోస్ట్‌ల్లో నిర్వహించిన తనిఖీలో రూ.19,54000 నగదు, 2.14 కిలోల వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నట్టు శ్రీలక్ష్మి తెలిపారు.

భక్తులతో రత్నగిరి కిటకిట

అన్నవరం, మే 4: ప్రముఖ పుణ్యక్షేత్రమైన సత్యదేవుడి సన్నిధి ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. ఇటీవల పది, ఇంటర్ పరీక్షలు ఫలితాలు వెలువడడంతో ఉత్తీర్ణులైన విద్యార్థులు తమ తల్లి దండ్రులతో స్వామిని దర్శించి మెక్కులు చెల్లించుకున్నారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా భక్తులు స్వామి సన్నిధికి చేరుకుని వ్రతాలాచరించారు. ఎండ నుంచి భక్తులకు ఉపశమనం కలిగించేందుకు అధికారులు మజ్జిగ పంపిణీ చేస్తూ పలుచోట్ల తాటాకు పందిళ్లను వేయించారు. శనివారం ఒక్కరోజు వివిధ విభాగాల ద్వారా సుమారు రూ.35 లక్షలు ఆదాయం లభించింది.



వ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

నేడు హీరో సాయిధరమ్‌తేజ్ రోడ్‌షో

పిఠాపురం, మే 4: పిఠాపురం నియోజకవర్గంలో మెగా సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ ఆదివారం రోడ్‌షో నిర్వహించనున్నారు. పిఠాపురం నుంచి పోటీ చేస్తున్న జనసేన అధినేత పవన్‌కల్యాణ్, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్‌లకు మద్దతుగా పిఠాపురం, గొల్లప్రోలు మండలాల్లో పర్యటించనున్నట్లు జనసేన పార్టీ వర్గాలు తెలిపాయి. ఆదివారం సాయంత్రం 4 గంటలకు పాత కందరాడ నుంచి రోడ్‌షో ప్రారంభించి కొత్త కందరాడ, కుమారపురం, చిత్రాడ, చినజగ్గంపేట, తాటిపర్తి, వన్నెపూడి, కొడవలి గ్రామాల మీదుగా రోడ్‌షో సాగనున్నది. పవన్ తరఫున సాయిధరమ్‌తేజ్ నిర్వహించే ప్రచార కార్యక్రమాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, మెగా అభిమానులు విజయవంతం చేయాలని నేతలు కోరారు.

కూటమి ఘన విజయం సాధించడం ఖాయం

కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్

ప్రత్తిపాడు, మే 4: జనసేన-టీడీపీ-బీజేపీ కలయిక జగన్ గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని, కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ పేర్కొన్నారు. నియోజకవర్గానికి చెందిన 100 వైసీపీ కుటుంబాలు శనివారం జనసేనలోకి చేరాయి. ప్రత్తిపాడు మండలం ఉద్దండ జగన్నాధపురం, పోతులూరు, శంఖవరం మండలం కొంతంగికి చెందిన వైసీపీ కార్యకర్తలు, నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేసి ఉదయ్ సమక్షంలో జనసేన పార్టీలోకి చేరగా పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ఆశయాలు అందరికీ నచ్చి జిల్లా వ్యాప్తంగా భారీస్థాయిలో జనసేనలో చేరికలు జరుగుతున్నాయన్నారు. పార్టీలోకి చేరిన వారికి గుర్తింపు లభిస్తుందన్నారు. కార్యక్రమంలో కురుమెళ్ళ వీరబాబు, కురుమెళ్ళ విష్ణులక్ష్మీనారాయణ, తగరపు తాతాజీ, బొండు అశోక్, మేడసారి వెంకట శివ, గణాశుల వెంకటరమణ, గాబు అప్పారావు, పేకేటి గంగ, కడిమి అంజిబాబు, నడిగట్ల శ్రీను, గట్టెం పెద్దకాపు, టేకు తాతాజీ, రౌతు చెక్రి, రామిరెడ్డి శ్రీను, వట్టికూళ్ళ నాని, యడ్ల శివ, కొప్పుల వీరబాబు, కరణం బాలాజీ, జీలకర్ర గంగాధర్, కర్రి మణిబాబు, రాయిపాటి వీరబాబు, రౌతు సుబ్బారావు, గోవిందు, వీరబాబు, ప్రసాద్, తోకల కిరణ్, కర్రి గంగ, ఉమ్మడి శ్రీను, జీలకర్ర రమణబాబు తదితరులు పాల్గొన్నారు.



ప్రత్తిపాడు: జనసేనలో చేరినవారితో ఎంపీ అభ్యర్థి ఉదయ్‌శ్రీనివాస్

కూటమిని గెలిపించేందుకు సిద్ధం

గండేపల్లి, మే 4: ఐదేళ్ల వైసీపీ అరాచక పాలనతో విసుగుచెందిన ప్రజలు, ఎన్నికల్లో కూటమిని అత్యంత మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్‌శ్రీనివాస్ అన్నారు. మండలంలో జడ్.రాగంపేట గ్రామ శివారున ఉన్న పరిణయ ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన కూటమి విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా నెహ్రూ, ఉదయ్‌శ్రీనివాస్, జనసేన జిల్లా అధ్యక్షుడు తుమ్మలబాబు, బీజేపీ అధ్యక్షుడు చిలుకూరి రవికుమార్, జగ్గంపేట జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. వారు మాట్లాడుతూ రాబోయే ఎనిమిది రోజులు చాలా కీలకమని.. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సమన్వయంతో పనిచేసి కూటమి గెలుపునకు సైనికుల్లా పనిచేయాలన్నారు. రాష్ట్ర కార్యదర్శులు కోర్పు లచ్చయ్యదొర, ఎస్వీఎస్ అప్పలరాజు, మండలాధ్యక్షుడు పోతుల మోహనరావు, కోర్పు సాయితేజ, జీను మణిబాబు, అడబాల భాస్కరరావు, బుదిరెడ్డి శ్రీనివాస్, తోట నవీన్, వెంకన్న, కందుల చిట్టిబాబు, కుంచే రాజా, మారిశెట్టి భద్ర ం, దొమ్మా శ్రీను, సుంకవిల్లి సత్యనారాయణ, తెలగారెడ్డి భద్రరావు, వల్లభశెట్టి కోటేశ్వరరావు, కృష్ణార్జున పాల్గొన్నారు.



గండేపల్లి: సమావేశంలో మాట్లాడుతున్న ఉదయ్‌శ్రీనివాస్, ఐక్యత చాటుతున్న కూటమి నాయకులు

కాకినాడ పోర్టును అభివృద్ధి చేస్తా

» సెజ్‌లో యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తా

» ప్రజాగళం బహిరంగ సభలో కాకినాడ పార్లమెంట్ కూటమి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్

కాకినాడ సిటీ, మే 4: కాకినాడ పోర్టును అభివృద్ధి చేస్తానని, సెజ్‌లో యువతకు ఉద్యోగావకాశాలు కల్పిస్తానని కాకినాడ పార్లమెంట్ జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ అన్నారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు రోడ్‌షో శనివారం రాత్రి కాకినాడ సంతచెరువు సెంటర్‌వద్దకు చేరుకోగా అక్కడ జరిగిన ప్రజాగళం బహిరంగ సభలో ఉదయ్ శ్రీనివాస్ ప్రసంగించారు. కాబోయే సీఎం చంద్రబాబుకు హృదయపూర్వక నమస్కారాలన్నారు. కూటమిని గెలిపిస్తే కేంద్రంనుంచి ఎక్కువ నిధులు తెచ్చి కాకినాడ జిల్లాను అభివృద్ధి చేయగలనన్నారు. కాకినాడ సెజ్‌లో రైతుల నుంచి ఎకరం రూ.3లక్షల చొప్పున 13వేల ఎకరాల భూమిని ఏ ఉద్దేశంతో తీసుకున్నారో అక్కడ పరిశ్రమలు రాకుండా చేసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని చూస్తున్నారన్నారు. వైసీపీ అభ్యర్థి సునీల్ వెంట రెండు కారవాన్‌లు తిరుగుతున్నాయని, కొంత దూరం నడవడం ఆ తర్వాత కారవాన్‌లోకి వెళ్లిపోయి చల్లదనంలో సేదతీరడం ఇదీ సునీల్ ఎన్నికల ప్రచారం తీరు అని అన్నారు. ప్రజల్లో తిరగలేని వారు, ఎలా ప్రజాసేవ చేస్తారో ప్రజలే ఆలోచించుకోవాలన్నారు. ఆయన ఏ రోజు ప్రజలతో మమేకం అయినదిలేదన్నారు. గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఎంపీగా తనను, సైకిల్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా కొండబాబును గెలిపించాలని కోరారు.



సభలో మాట్లాడుతున్న కూటమి ఎంపీ అభ్యర్థి ఉదయ్ శ్రీనివాస్

పట్టురైతుల సమస్యలు పరిష్కరిస్తాం

జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు

పిఠాపురం/గొల్లప్రోలు రూరల్, మే 4: పట్టురైతుల సమస్యల పరిష్కారానికి జనసేన, టీడీపీ, బీజేపీ కూటమి కట్టుబడి ఉందని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు తెలిపారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని జనసేన అధినేత పవన్‌కల్యాణ్ నివాసంలో శనివారం జరిగిన కార్యక్రమంలో 100మందికి పైగా పట్టురైతులు జనసేనలో చేరారు. వీరితో పాటు వైసీపీకి చెందిన మాజీ ఎంపీపీ ఉలవకాయల సత్యనారాయణ ఆ పార్టీని వీడి జనసేనలో చేరారు. వారికి నాగబాబు పార్టీ కండువాలు కప్పి జనసేనలోకి ఆహ్వానించారు. నాగబాబు మాట్లాడుతూ పవన్ స్వయంగా చేబ్రోలు వచ్చి పట్టురైతుల సమస్యలు తెలుసుకోవడంతో పాటు వారి అండగా నిలిచారని గుర్తు చేశారు. జనసేనలో చేరినవారిలో మాజీ ఎంపీపీ ఉలవకాయలతో పాటు ఓరుగంటి సత్తిబాబు, శివ గంగాధరరామారావు, ఓరుగంటి సూర్యనారాయణ, వైసీపీ జిల్లా కమిటీ సభ్యుడు బండి సత్యశంకర్, లోకారెడ్డి బ్రదర్స్‌తో పాటు వివిధ వర్గాల ప్రజలు ఉన్నారు. పట్టురైతులు మాట్లాడుతూ తమ వినతుల మేరకు కూటమి మేనిఫెస్టోలోనూ, పవన్ కల్యాణ్ ప్రకటించిన నియోజకవర్గ మేనిఫెస్టోలో సెరీకల్చర్ విషయాలకు చోటు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు గానూ పవన్‌కు తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ అన్నికులాలుకు చెందిన పట్టురైతులు జనసేనలో చేరినట్లు తెలిపారు.



నాగబాబు సమక్షంలో జనసేనలో చేరిన ఉలవకాయల సత్యనారాయణ

జనసేనలో చేరికలు

గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన నలుగురు వలంటీర్లు జనసేన పార్టీలో చేరారు. జనసేన నేత నాగబాబు సమక్షంలో వలంటీర్లుగా పనిచేస్తున్న చల్లా వీరకుమార్, ఓరుగంటి స్వామి, గంగాధర్, చంద్రశేఖర్‌లు పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గ సమన్వయకర్త మేడిశెట్టి సూర్యకిరణ్(బాబీ) ఆధ్వర్యంలో 150మంది నాగబాబు సమక్షంలో పార్టీ చేరారు. కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వరుపుల తమ్మయ్యబాబు, కరణం సుబ్రహ్మణ్యం, గాబు సుభాష్, బుజ్జి, షేక్ సలీమ్, రమేష్, నానాజీ తదితరులు పాల్గొన్నారు.

ద్వారంపూడి దోచుకున్న రూ.1500 కోట్లు వెనక్కి రప్పించాలి

ప్రజాగళం బహిరంగ సభలో కాకినాడ సిటీ కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు

కాకినాడ సిటీ, మే 4: కాకినాడ ప్రజలు పన్నుల రూపంలో చెల్లించిన సొమ్ము టీడీఆర్ బాండ్ల ద్వారా రూ.500కోట్లు, ఓఎన్‌జీసీ మత్స్యకారులకు పరిహారంగా ఇచ్చిన రూ.1000 కోట్లు మొత్తం రూ.1500 కోట్లు కాకినాడ ఎమ్మెల్యే ద్వారంపూడి దోచుకున్నాడని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ సొమ్మును ద్వారంపూడి నుంచి వెనక్కి రప్పించాలని కాకినాడ సిటీ అసెంబ్లీ నియోజకర్గ టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు టీడీపీ అధినేత చంద్రబాబును కోరారు. టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు రోడ్‌షో శనివారం రాత్రి కాకినాడ సంతచెరువు సెంటర్ వద్దకు చేరుకోగా అక్కడ జరిగిన ప్రజాగళం బహి రంగ సభలో తొలుత కొండబాబు మాట్లాడారు. చంద్రబాబు నాయుడుకు కాకినాడ ప్రజలందరి తరఫున పాదాభివందనం చేస్తున్నానని, ఆయనకు ఘనస్వాగతం పలికిన ప్రజలందరకీ ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఒకప్పటి కోక్‌నాడ ఆ తర్వాత కాకినాడగా మారి పెన్షనర్స్ పేరడైజ్‌గా పిలిచేవార న్నారు. అలాంటి కాకినాడ ఎలా ఉండాలో, ఏమేం కావాలో ప్రజలు ఎన్నోకలలు కన్నారన్నారు. 2014లో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయిన తర్వాత కాకినాడను స్మార్ట్ సిటీగా చేసి ప్రజల కలలు నెరవేర్చారన్నారు. కాకినాడ లో ఎంతో అభివృద్ధి జరుగుతున్న సమయంలో మళ్లీ ఎన్నికలు వచ్చి అధికారం కోల్పోయామన్నారు. ఈఐదేళ్లలో కాకినాడ స్మార్ట్‌సిటీని గంజాయి సిటీగా, డ్రగ్స్ సిటీగా, రౌడీల సిటీగా, దొంగల సిటీగా పిలుస్తున్నారన్నారు. కాకినాడ స్మార్ట్ సిటీ ఈ రోజున గంజాయి కేంద్రంగా మారిపోయిందని, పేదల బియ్యం ఇక్కడి నుంచే ఎగుమతి అవుతున్నాయన్నారు. మళ్లీ స్మార్ట్‌సిటీని ఒక ఆదర్శ సిటీగా తీర్చిదిద్దాలనేది అందరి కోరికని తెలిపారు. ఈ మధ్య జగన్మోహనరెడ్డి కాకనాడ వచ్చినప్పుడు చంద్రశేఖరరెడ్డి చాలా ఆదర్శవంతుడని చెబుతున్నారన్నారు. ఎంత ఆదర్శవంతుడంటే ఇక్కడ సీబీసీఎన్‌సీ క్రైస్తవుల ఆస్తులు న్యాయని, వాటిని కూడా కబ్జా చేశాడన్నారు. రోడ్ విస్తరణలో ఇచ్చే టీడీఆర్ బాండ్లను ఎటువంటి భూమి ఇవ్వకుండా భూమి ఇచ్చినట్లు చూపించి ద్వారంపూడి రూ.500కోట్లు టీడీఆర్ బాండ్ల ద్వారా కాజేస్తే టీడీపీ బయట పెట్టిందన్నారు. దానిపై కమిషనర్, రిజిస్ట్రార్, అధికారులు సస్పెండ్ అయ్యారు తప్ప ద్వారంపూడికి ఏమీ కాలేదన్నారు. జరుగుతున్న అరాచకాలపై ఎవరికీ చెప్పుకోలేని పరిస్థితిలో కాకినాడ ప్రజలు ఉన్నారని, పోలీస్‌స్టేషన్‌కు వెళ్లినా న్యాయం జరగడం లేదన్నారు. ఓఎన్‌జీసీ మత్స్యకారులకు ఇచ్చిన జయలక్ష్మి కోపరేటివ్ సొసైటీ బ్యాంకు వ్యవహారంలోకి వెళ్లి రూ.100కోట్లు కాజేశాడని, ఈ బ్యాంకు డిపాజిటర్లు 26వేలమంది తమ డిపాజిట్ల సొమ్ము కోసం పడిగాపులు పడుతున్నారన్నారు. లారీఓనర్స్ గ్రీన్‌ట్యాక్స్ రూ.200 ఉండేదని, ఈరోజు రూ.18వేలు వసూ లు చేస్తున్నారన్నారు. కాకినాడ ప్రజల నుంచి దోచుకున్న రూ.1500కోట్లతో ద్వారంపూడి ఎన్నికలకు వెళ్తున్నాడన్నారు. జగన్ ఈ మధ్య ద్వారంపూడిని పిలిచి ఆయన దగ్గర ఉన్న రూ.1500కోట్ల అవినీతి సొమ్ము నుంచి తునికి రూ.50కోట్లు, జగ్గంపేటకు రూ.50 కోట్లు, పెద్దాపురానికి రూ.50కోట్లు, ప్రత్తిపాడుకు రూ.50కోట్లు, పవన్‌కళ్యాణ్ పోటీచేస్తున్న పిఠాపురానికి రూ.100కోట్లు, కాకినాడకు ఎన్ని కోట్లు అయినా ఖర్చు పెట్టమని చెపుతు న్నాడన్నారు. ద్వారంపూడి దోచుకున్న అవినీతి సొమ్మంతా వెనక్కి రప్పించి కాకినాడ ప్రజలకు ఇప్పించాలని కొండబాబు కోరారు.



ప్రజాగళం సభలో అభివాదం చేస్తున్న కాకినాడ సిటీ కూటమి అభ్యర్థి వనమాడి

అనుమతులు లేకుండా తరలిస్తున్న గాజు గ్లాసులు సీజ్

పిఠాపురం, మే 4: పిఠాపురం జగ్గయ్య చెరువు బీఎంఆర్ స్కూల్‌వద్ద ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు శనివారం రాత్రి వాహనాల తనిఖీ నిర్వహించారు. అనుమతి లేకుండా కారులో తరలిస్తున్న 17 అట్ట పెట్టెల్లో ఉన్న గాజు గ్లాసులను అధికారులు సీజ్ చేశారు. కారుతో సహా సీజ్ చేసిన గాజు గ్లాసులను తహసీల్దార్ ఆఫీస్‌కు తరలించారు.

కాకినాడ

భేటీ బచావో.. భేటీ పడావోపై అవగాహన

కార్పొరేషన్(కాకినాడ), మే 4: కాకినాడ అర్బన్ ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ కె.దయమణి అధ్యక్షతన జిల్లా బాలల పరిరక్షణ అధికారి సీహెచ్.వెంకట్రావు ఆధ్వర్యంలో దుమ్ములపేట పరిసర ప్రాంతాల్లో భేటీ బచావో.. భేటీ పడావోపై అవగాహన నిర్వహించారు. మంచి స్పర్శ, చెడు స్పర్శ, బాల్య వివాహం, వాటిపై వివరించారు. బాల్య వివాహం జరిగినట్లు తెలిస్తే 1098కి సమాచారం ఇస్తే సిబ్బంది చర్యలు తీసుకుంటారన్నారు. బాలల పరిరక్షణ సిబ్బంది సవరపు చినబాబు, దుర్గభవానీ పాల్గొన్నారు.

కూటమితోనే రాష్ట్ర భవిష్యత్తు

పెద్దాపురం అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప



పెద్దాపురంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న చినరాజప్ప

పెద్దాపురం, మే 4: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమితో రాష్ట్ర భవిష్యత్తు బాగుపడుతుందని పెద్దాపురం కూటమి అభ్యర్థి నిమ్మకాయల చినరాజప్ప అన్నారు. పెద్దాపురం పట్టణ పరిధిలోని 8వ వార్డులో ఆయన శనివారం ప్రచారం చేపట్టారు. ప్రతీ ఇంటికీ తిరుగుతూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మహిళలు ఆయనకు హారతులు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రాక్షస పాలనకు చరమగీతం పాడాలన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఎప్పుడూ తమ శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్ర వెనుకబడిందన్నారు. మళ్లీ కూటమి అధికారం చేపట్టడం ద్వారా రాష్ట్ర భవిష్యత్తు మెరుగుపడుతుదన్నారు. ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు రాజాసూరిబాబు రాజు, కర్రి వెంకటరమణ, తూతిక రాజు పాల్గొన్నారు.

'కూటమికి అనూహ్య స్పందన'

సామర్లకోట, మే 4: ఎన్నికలలో పోటీచేస్తున్న కూటమి అభ్యర్థులకు అన్ని వర్గాల నుంచీ అనూహ్యస్పందన, మద్దతు లభిస్తుందని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నిమ్మకాయల చిన రాజప్ప, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు తుమ్మల బాబు పేర్కొన్నారు. శనివారం సామర్లకోట లారీ ఓనర్స్, వర్కర్స్ యూనియన్ ఆహ్వానం మేరకు లారీ స్టాండ్ ఆవరణకు రాజప్ప, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లు కూటమి నాయకులతో కలిసి లారీ కార్మికులను, ఓనర్లను కలిసి కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. తమ యూనియన్ తరపున సంపూర్ణ మద్దతును ఇచ్చేందుకు అంగీకరించారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులను యూనియన్ నాయకులు శాలువాలతో సత్కరించి పూలమాలలు వేసి అభినందించారు. కార్యక్రమంలో యూనియన్ మాజీ నాయకులు ముత్యం రాజబాబు, సప్పా సుబ్రహ్మణేశ్వరరావు, ప్రసాద్, కూటమి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం స్థానికంగా ఉన్న టాక్సీ స్టాండ్ ఓనర్స్, డ్రైవర్స్ యూనియన్, స్టేషన్ సెంటర్ ఆటో యూనియన్ల కార్మికులను కలిసి టీడీపీకి మద్దతు తెలియజేయాలని ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కోరడంతో వారు అంగీకరించారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

సామర్లకోట మండలంలోని రావువారి చంద్రంపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు జల్లిగంపల సాయిబాబు, తలాటం త్రాసు, కొటికలపూడి బాబ్జీ, దేశిరెడ్డి వెంకన్నబాబు, గాదం సూరిబాబు, బొండా శ్రీను తదితర 30 మంది కార్యకర్తలు శనివారం రాజప్ప సమక్షంలో టీడీపీ చేరారు.







సామర్లకోట: ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులకు పూలతో స్వాగతం పలుకున్న లారీ కార్మికులు, సమావేశంలో ప్రసంగిస్తున్న చినరాజప్ప, టీడీపీలో చేరినవారితో రాజప్ప

కూటమి అభ్యర్థులను గెలిపించాలి



ప్రత్తిపాడులో సమావేశంలో పాల్గొన్న నాయకులు

ప్రత్తిపాడు, మే 4: రాష్ట్రాభివృద్ధికి జరగబోయే ఎన్నికల్లో ప్రజలు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని తెలంగాణ రాష్ట్ర టీడీపీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య కోరారు. ప్రత్తిపాడు ముస్సిబ్ వారి రామాలయం సమీపంలోని దుర్గమ్మ గుడి సెంటర్‌లో శనివారం పెరికిల ఆత్మీయ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, నిరుద్యోగ యువతకు ఉపాధి, రహదారులు, సంక్షేమ అభివృద్ధి కూటమి ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందన్నారు. ప్రత్తిపాడు ఎమ్మెల్యే అభ్యర్థి వరుపుల సత్యప్రభకు సైకిల్ గుర్తుపై, కాకినాడ ఎంపీ అభ్యర్థి ఉదయ శ్రీనివాస్‌కు గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీజేపీ నాయకుడు సింగిలిదేవ్ సత్తిరాజు, టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి మదినే దొరబాబు, గ్రామపెద్దలు ఇంటి వెంకటరమణ, మదినే బాబ్జి, పెరికి సాధికార సమితి సభ్యులు చిలకమర్తి వీరభద్రం, వనపర్తి సతీష్ పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల కోసం ప్రచారం

కార్పొరేషన్ (కాకినాడ), మే 4: జగన్నాథపురం 23వ డివిజన్‌లో కాకినాడ పార్లమెంటు ఎన్నికల కమిటీ సభ్యుడు మల్లాడి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో సిటీ కూటమి అభ్యర్థి వనమాడి కొండబాబు, ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. వీరెల్లి ఏసు, పూర్ణ, నులుకుర్తి సాయి, కోటిపల్లి ఏసు పాల్గొన్నారు.

శృంగారవల్లభస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు

పెద్దాపురం, మే 4: మండలంలోని తిరుపతి శృంగారవల్లభస్వామి ఆలయానికి శనివారం భక్తులు అధిక సంఖ్యలో పోటెత్తారు. స్వామివారి దర్శనానికి తెల్లవారుజామునే బారులు తీరారు. టిక్కెట్ల విక్రయం ద్వారా రూ.2,60,620, అన్నదాన విరాళాలు రూ.51,045 ఆదాయం, కేశఖండన ద్వారా రూ.11,720 తులాభారం రూ.350, కానుకల ద్వారా రూ.5,120 వెరసి రూ.3,28,855 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. సుమారు 10 వేలమంది భక్తులు స్వామివారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారని చెప్పారు. దేవస్థానం ఛైర్మన్ కర్రి జగదీష్, దేవస్థానం అర్చకులు పెద్దింటి నారాయణాచార్యులు తదితరులున్నారు.

వేగుళ్లమ్మ జాతర ప్రారంభం



గొల్లప్రోలు రూరల్, మే 4: గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామ దేవతగా విరాజిల్లుతున్న వేగుళ్లమ్మ జాతర మహోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాలు 5 రోజులు పాటు కొనసాగుతాయి. అమ్మవారికి పంచామృతాలు, హరిద్ర, కుంకుమ, సుగంధ జలాలుతో అభిషేకాలు నిర్వహించి అనంతరం ప్రత్యేకంగా అలంకరించారు. సౌభాగ్య స్త్రీలతో లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగింది. పాకలపాటి రామరాజు కుటుంబసభ్యులు అమ్మవారికి రూ.50వేలు విలువ చేసే బంగారు నేత్రాలు సమర్పించారు. ఆలయ అర్చకులు చెరుకూరి వీరబాబు, దత్తులు పూజాది కార్యక్రమాలు నిర్వహించగా, ఆలయ సేవాసమితి సభ్యులు ఏర్పాట్లు చేశారు.

రామలింగేశ్వరస్వామి కల్యాణం

గొల్లప్రోలు, మే 4: పట్టణంలోని శివాలయంలో ఉన్న రాజరాజేశ్వరీ సమేత ఉమా రామలింగేశ్వరస్వామి కల్యాణం శనివారం రాత్రి కనులపండువగా జరిగింది. స్వామి, అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించిన వేదికపై ఉంచి వేదపండితుల మంత్రోశ్చారణల మధ్య కల్యాణ క్రతువును జరిపించారు. అంతకు ముందు ఉదయం ధ్వజారోహణం, సాయంత్రం గ్రామోత్సవం జరిగాయి. భక్తులు అధికంగా పాల్గొన్నారు.

కూటమితో సంక్షేమ పథకాల పునరుద్ధరణ

టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వర్మ



కొత్తపల్లి: ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేస్తున్న వర్మ

కొత్తపల్లి, మే 4: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వంలో రద్దు చేసిన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ పథకాలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపట్టనుందని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఎస్వీఎస్ఎన్ వర్మ హామీ ఇచ్చారు. కొత్తపల్లి మండలంలో కొత్తమూలపేట, పొన్నాడ శివారు శీలంవారి పాకలు దళితవాడల్లో పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి పవన్‌కల్యాణ్, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌కు గాజుగ్లాసుకే ఓట్లేసి అత్యధిక మెజార్టీతో నెగ్గించాలని శనివారం వర్మ ఇంటింటా ప్రచారం నిర్వంచారు. కూటమి ప్రభుత్వం అమలు చేసే మేనిఫెస్టో కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు. అనిశెట్టి సత్యానందరెడ్డి, మాతా మాధవి, శీలం రాజామణి, గుత్తుర్తి త్రిమూర్తులు, మాతా బాలకృష్ణ, జనసేన నాయకులు వడ్డి రాజేష్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంలోనే మహిళలకు రక్షణ

పిఠాపురం రూరల్, మే 4: టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వంలోనే మహిళలకు రక్షణ లభిస్తుందని, వారి జీవితాలకు భరోసా ఏర్పడుతున్నదని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మ సతీమణి లక్ష్మీదేవి తెలిపారు. పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న పవన్‌కల్యాణ్‌కు మద్దతుగా పిఠాపురం మండలం విరవాడ గ్రామంలో ఆమె శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వర్మ ఎమ్మెల్యేగా ఉండగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించారని, కూటమి ప్రభుత్వం రాగానే పురుషోత్తపట్టణం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించి 2 పంటలకు పుష్కలంగా సాగునీరు అందించడం జరుగుతుందన్నారు. గ్రామ మహిళా నాయకులు పావని, భూలక్ష్మి, నాగమణి, మహిళా విభాగం అధ్యక్షురాలు అన్నపూర్ణ, గాయత్రి, పద్మ, ధనలక్ష్మి, సత్యవేణి, దుర్గ, జనసేన పార్టీ నాయకురాలు వెంకటలక్ష్మి తదితరులున్నారు.

మెగా డీఎస్సీపైనే తొలి సంతకం



ప్రచారంలో మాట్లాడుతున్న యనమల

కోటనందూరు, ఏప్రిల్ 4: టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీపైనే తొలి సంతకం ఉంటుందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు తెలిపారు. శనివారంరాత్రి మండలంలోని కెవిఅగ్రహారం, పాతకొట్టాం, కెకొట్టాం, ఎల్‌డిపేట, అల్లిపూడి గ్రామంలో పార్టీ మండలాధ్యక్షుడు గాడి రాజుబాబు ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. యనమల మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని, వెంటనే ఇచ్చిన హామీలు అమలు చేస్తామని తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు పూర్తి అండగా ఉంటామని, కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మోతుకూరి వెంకటేష్, పెంటకోటబాస్కర సత్యనారాయణ, అంకంరెడ్డి రమేష్, షేక్‌నవాబ్‌జానీ, డి చిరంజీవిరాజు, అంకంరెడ్డి బుల్లిబాబు, చిటికెల సత్యనారాయణ, పెనుముచ్చునాగేశ్వరరావు, పోతల సూరిబాబు, గాది రాము, మాతిరెడ్డిబాబులు, శ్రీరామమూర్తి, జనసేన నేతలు పెదపాత్రుని శ్రీనివాస్, పెనుముచ్చు ప్రవీణ్, అకెళ్లశాస్త్రీ ఉన్నారు.

'మంచినీటి సమస్య పరిష్కరించాలి'

ఏలేశ్వరం, మే 3: మంచినీటి సమస్యను పరిష్కరించాలంటూ మహిళలు నగరపంచాయితీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. శనివారం 1వ వార్డుకి చెం దిన బత్తిన కృపావతి, చెల్లి రాజమణి, గుమ్మల సత్యనారాయణ, బత్తిన సీత, మాసా సుధ, లంకా ముసలమ్మ, అక్షౌ లవకుమారి, దళాల జ్యోతి తదితరులు తమ వార్డులో తాగడానికి నీరు లేక 3రోజుల నుంచి అనేక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. కుళాయిలు రాకపోయినా చేతిపంపులను ఉపయోగించుకుని దాహార్తి తీర్చుకునేవారమని, చేతి పంపు మరమ్మతులకు గురికావడంతో కనీసం కాలనీ వాసులు తాగడానికి నీరులేదని కమిషనర్ శివప్రసాద్‌కు వినతి ఇచ్చారు.

పవన్‌కు విజయం చేకూర్చాలి



ఉప్పాడలో ప్రచారం నిర్వహిస్తున్న జబర్దస్త్ నటులు

ఉప్పాడ (కొత్తపల్లి), మే 4: టీడీపీ కూటమి పిఠాపురం ఎమ్మెల్యే అభ్యర్థి అభ్యర్థి పవన్‌కల్యాణ్, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్‌లను భారీ మెజార్టీతో విజయం చేకూర్చాలని జబర్దస్త్ టీమ్ సభ్యులు శనివారం ఉప్పాడ తీర ప్రాంత గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఎంపీ అభ్యర్థి ఉదయ్‌శ్రీనివాస్ భార్యతో పాటు జబర్దస్త్ నటుడు బాబీ, యాంకర్ ప్రత్యూష మత్స్యకారుల ఇళ్లకు వెళ్లి గాజు గ్లాసుగుర్తుకు ఓట్లేసి అఖండ మెజార్టీ చేకూర్చాలని కోరారు. జనసేన రాష్ట్ర వీరమహిళ లక్ష్మీనాయుడు పవన్‌కు మద్దతుగా ఉప్పాడలో ప్రచారం నిర్వహించారు. సుమారు 7నెలల కిందట సముద్రంపైకి వేటకు వెళ్లి గల్లంతైన వంకా కృపారావు ఆచూకీ ఇప్పటికీ దొరకలేదని, నేటి వరకు కుటుంబాన్ని ఏ ఒక్కరు ఆదుకోలేదని మత్స్యకారులు కన్నీటి వాపోయారు. ఈ విషయాన్ని పవన్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. టీడీపీ నాయకుడు రమణ పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ ఎంఈవో-1గా వేణుగోపాల్

సర్పవరం జంక్షన్, మే 4: కాకినాడ రూరల్ మండల విద్యాశాఖాధికారి-1గా వేణుగోపాల్‌ని విద్యాశాఖ అధికారులు నియమించారు. ఇక్కడ విధులు నిర్వహించిన గణేష్‌బాబు పదవీ విరమణ చేయడంతో ఆయన స్థానంలో కొత్తపల్లి మండల ఎంఈవోగా పనిచేస్తున్న వేణుగోపాల్‌కి అదనపు ఎంఈవో-1 నియమించారు. శనివారం ఆయన రమణయ్యపేట మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. వేణుగోపాల్‌ని పీఆర్‌టీయూ నాయకులు చింతాడ ప్రదీప్‌కుమార్, రాష్ట్ర కౌన్సిలర్ సీహెచ్ శ్రీనివాస్, వాసంశెట్టి కామేశ్వరరావు, డీవీవీ బాపిరాజు, ఎంవీ మణికుమార్, ఏ గంగిరెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందించారు.

ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను గెలిపించాలి

జగ్గంపేట అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ప్రచారం





జగ్గంపేట: ప్రచారంలో ప్రజలకు నమస్కరిస్తున్న జ్యోతుల నెహ్రూ, నెహ్రూకు విజయతిలకం దిద్దుతున్న మహిళ

జగ్గంపేట, మే 4: ఎన్నికల్లో సైకిల్ గుర్తుపైన, గాజుగ్లాసు గుర్తుపైన ఓటు వేసి టీడీపీ-జనసేన- బీజేపీ కూటమి అభ్యర్థులను గెలిపించాలని జగ్గంపేట కూటమి అభ్యర్థి జ్యోతుల నెహ్రూ ప్రజలను కోరారు. శనివారం ఆయన మన్యం వారి పాలెం, కృష్ణాపురం, గోవిందపురం గ్రామాల్లో చైతన్య రథంపై ఎన్నికల ప్రచారం చేపట్టగా ప్రజల నుంచి అపూర్వ స్పందన లభించింది. నెహ్రూ మాట్లాడుతూ వైసీపీ అసమర్థ పాలన వల్ల గ్రామాల్లో రైతులు నీళ్లు అందక పొలా లు ఎండిపోయి అపారనష్టం వాటిల్లిందని.. కూటమి ప్రభు త్వం వచ్చిన తర్వాత తాళ్ళూరు, రాజపూడి లిఫ్టలను పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేయించి రైతులకు నీరు అందిస్తానని.. ఇటీవల జగ్గంపేట ప్రజాగళం సభలో చంద్రబాబు, కిర్లంపూడి విజయభేరి సభలో పవన్‌కల్యాణ్ హామీ ఇచ్చారని తెలిపారు. మాజీ మంత్రి కేఎస్ జవహర్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

జగ్గంపేటలో స్థానికంగా ఓ ఫంక్షన్ హాల్లో జ్యోతుల నెహ్రూ గెలుపు కోసం టీడీపీ పెరికి సాధికారసమితి కన్వీనర్ వనపర్తి వీరభద్రరావు(బద్రి)రూపొందించిన కరపత్రాలను నెహ్రూ ఆవిష్కరించి కూటమి నాయకులకు అందించారు. బద్రి మాట్లాడుతూ పెరిక కులం కోసం ఉమ్మడి మేనిఫెస్టోలో బీసీడిక్లరేషన్ ఏర్పాటు చేశారన్నారు. నెహ్రూకు సైకిల్‌గుర్తుపై, కాకినాడ ఎంపీ అభ్యర్థి ఉదయ్‌శ్రీనివాస్‌కు గాజుగ్లాసు గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా పెరిక సాధికారసమితి కన్వీనర్ కొమిరిశెట్టి నరసింగరావు, సభ్యులు సతీష్, గొడే బాల, కంట శ్రీను, గొడే దొరబాబు, దిడ్డి శ్రీను, ఎస్‌వీఎస్ అప్పలరాజు, కుంచే రాజా, కుందుల చిట్టిబాబు, యర్రంశెట్టి బాబ్జి, తమన్న దొర, కుంచే రామకృష్ణ, గరగా గోవిందు, పోసిన బాబురావు, పాలకుర్తి ఆదినారాయణ ఉన్నారు.

తోట సునీత ప్రచారం

కిర్లంపూడి, మే 4: కూటమి అభ్యర్థులను అత్యంత మెజార్టీతో గెలిపించుకోవాలని జ్యోతుల నెహ్రూ కుమార్తె తోట సునీత అన్నారు. వీరవరంలో ఎంపీపీ తోట రవి, తోట గాంధీ ఆధ్వర్యంలో ఇంటింటా టీడీపీ ప్రచారం నిర్వహించారు. జగ్గంపేట జనసేన ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్, తోట సర్వారాయుడు, టీడీపీ మండలాధ్యక్షుడు చదరం చంటిబాబు, తూము కుమార్, భూపాలపట్నం సర్పంచ్ వీరంరెడ్డి కాశీబాబు, సూరిబాబు, బొజ్జపు శ్రీను, సర్పంచ్ అల్లు విజయ్‌కుమార్, గరగా గోవిందు, గొడే బాల, సూరిశెట్టి వెంకటశివ ఉన్నారు.





జగ్గంపేట: కరపత్రాలు ఆవిష్కరిస్తున్న జ్యోతుల నెహ్రూ, కిర్లంపూడి:వీరవరంలో ప్రచారం నిర్వహిస్తున్న తోట సునీత

కాంగ్రెస్‌తోనే ప్రత్యేక హోదా సాధ్యం : పళ్లంరాజు



పిఠాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న పళ్లంరాజు

పిఠాపురం, మే 4: కాంగ్రెస్ పార్టీతోనే ఏపీకి ప్రత్యేక హోదా సాధ్యమవుతుందని కేంద్ర మాజీ మంత్రి, కాకినాడ ఎంపీ కాంగ్రెస్ అభ్యర్థి ఎంఎం.పళ్లంరాజు అన్నారు. పిఠాపురం కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మాదేపల్లి సత్యానందరావు(చిట్టిబాబు)తో కలిసి పిఠాపురం పట్టణంతో పాటు చిత్రాడ, ఎల్ఎన్ పురం, కుమారపురం, విరవ, విరవాడ, మల్లాం, జల్లూరు తదితర గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పిఠాపురం కాంగ్రెస్ ఇన్‌చార్జి మేడిది శ్రీనివాసరావు పాల్గొన్నారు.

హస్తం గుర్తుపై ఓటు వేయండి

జగ్గంపేట, మే 4: మోసపూరిత మోదీని ఓడించాలని, ఇండియా కూటమి గెలింపించాలని మాజీ ఎంపీ, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, కేంద్ర మాజీ మంత్రి కేఎల్‌రావు కుమారుడు కె.విజయ్‌రావు, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి బండ్ల శ్రీనివాస్ పేర్కొన్నారు. రాజ్యాంగ పరిరక్షణ వేదిక బృందంగా చేస్తున్న రాష్ట్ర పర్యటనలో భాగంగా శనివారం జగ్గంపేటలో టౌన్‌హాల్ ఆవరణలో నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి మరోతి శివగణేష్‌తో కలిసి మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ కాకినాడ ఎంపీ అభ్యర్థి పళ్లంరాజు, జగ్గంపేట ఎమ్మెల్యే అభ్యర్థి మరోతి శివగణేష్‌కు హస్తం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. శ్రీవత్సవాయి సత్యనారాయణరాజు, డాక్టర్ నక్క సత్యనారాయణ పాల్గొన్నారు.

'సత్యప్రభను గెలిపించాలి'



కత్తిపూడిలో ప్రచారం చేస్తున్న నటుడు ఇంద్రనీల్

శంఖవరం, మే 4: ప్రత్తిపాడు కూటమి అభ్యర్థి వరుపుల సత్యప్రభను భారీ మోజార్టీతో గెలిపించాలని సీరియల్ నటుడు ఇంద్రనీల్ వర్మ కత్తిపూడిలో ప్రచారం చేశారు. టీఎన్‌టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెన్నా ఈశ్వరుడు ఆధ్వర్యంలో శనివారం కత్తిపూడిలో ఆయన పర్యటించి సైకిల్ గుర్తుకు ఓటు వేసి సత్యప్రభను, కాకినాడ ఎంపీ అభ్యర్థి తంగెళ్లకు గాజుగ్లాసుకు గుర్తుపై ఓటు వేసి గెలపించాలని కోరారు. కార్యక్రమంలో సాధనాల లక్ష్మిబాబు, కంచిబొయిన శ్రీను, గాబు కృష్ణ, దేశలింక వెంకటరమణ, దేవర నాని పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం

తొండంగి, మే 4: గ్రామాల్లో అస్తవ్యస్థమైన రహదారులు తదితర మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామని టీడీపీ కూటమి తుని అభ్యర్థి యనమల దివ్య అన్నారు. శనివారం అద్దరిపేట, వేమవరం గ్రామాల్లో జరిగిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ వైసీపీ పాలనలో రహదారులు గుంతల మయంగా మారాయన్నారు. తాగునీరు, డ్రైనేజీ వ్యవస్థలు అధ్వాన్నస్థితికి చేరాయన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని సరి చేసి మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యక్రమంలో యనమల నాగేశ్వరావు, యనమల రాజేష్, కోడ వెంకటరమణ, చొక్కా అప్పారావు, ముత్తి మహేష్, ముత్తి రమణ, యజ్జల రమణ, చొక్కా కాశీ, సాధనాల నూకరాజు, అరిగెల నర్సింహమూర్తి, తాటిపర్తి శివ పాల్గొన్నారు.

టీడీపీలో చేరిక

జగ్గంపేట, మే 4: వేలంక గ్రామానికి చెందిన చామంతి శ్రీనుకు బలవంతంగా వైసీపీ కండువా వేయడంతో దాన్ని తీసివేసి శనివారం జగ్గంపేట టీడీపీ కార్యాలయంలో మాజీ మంత్రి కేఎస్ జవహర్ చేతులమీదుగా టీడీపీ కండువా కప్పుకున్నారు.ఎస్‌వీఎస్ అప్పలరాజు,ఇంటి తమాజీ ఉన్నారు.



కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసేందుకు ప్రజలు సిద్ధం

కాకినాడ రూరల్ అభ్యర్థి పంతం నానాజీ





మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న పంతం నానాజీ, పంతం నానాజీపై పూల వర్షం కురిపిస్తున్న మహిళలు

సర్పవరం జంక్షన్, మే 4: రాష్ట్రంలో విధ్వంస, రాక్షస పాలన కావాలో.. సుస్థిర అభివృద్ధి, సంక్షేమంతో కూడిన సమర్థవంతమైన పాలన కావాలో ప్రజలు తేల్చుకోవాల్సిన తరుణం ఆసన్నమైందని కాకినాడ రూరల్ అసెంబ్లీ జనసేన కూటమి అభ్యర్థి పంతం వెంకటేశ్వరరావు (నానాజీ) కోరారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం రమణయ్యపేట శివారు కొత్తూరు సెంటర్ నుంచి రమణయ్యపేట వరకు టీడీపీ-జనసేన, బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలతో కలసి రోడ్ షో, ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు, పవన్‌లు ప్రకటించిన ఉమ్మడి మేనిఫెస్టోపై ప్రజలంతా ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేకపోవడంతో గ్రామాల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే ఇంటింటికీ పూర్తిస్థాయిలో సురక్షిత తాగునీటి సరఫరా, డ్రైనేజీలు, రోడ్లు తదితర వసతులు కల్పి ంచడం జరుగుతుందన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూటమి ప్రభుత్వానికి ఓట్లు వేసేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. గాజు గ్లాసు గుర్తుపై ఓట్లేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా తంగెళ్ల ఉదయశ్రీనివాస్‌ని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస బాబా, రాష్ట్ర నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నులుకుర్తి వెంకటేశ్వరరావు, జనసేన నాయకులు కరెడ్ల గోవిందు, తాటికాయల వీరబాబు, శిరంగు శ్రీనివాసరావు, మాచవరపు సత్యనారాయణ ఉన్నారు.

జనసేనలో చేరికలు

కరప మండలం గొర్రిపూడికి చెందిన జనసేన గ్రామ అధ్యక్షుడు అన్నవరం ఆధ్వర్యంలో మాజీ ఎంపీటీసీ కటకం వీరేశ్వరరావు, 6వ వార్డు సభ్యులు శివకోటి శ్రీనుబాబులతో 15 మంది వైసీపీ కార్యకర్తలు జనసేన తీర్థం పుచ్చుకున్నారు. రమణయ్యపేట ఎఫ్‌సీఐ కాలనీకి చెందిన వైసీపీ నాయకులు అశ్వద్, దుర్గ, అరుణలతో పాటూ అనుచరులు పార్టీలో చేరారు. వారికి కాకినాడ రూరల్ జనసేన కూటమి అభ్యర్థి నానాజీ పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు.



జనసేనలో చేరినవారిని ఆహ్వానిస్తున్న పంతం నానాజీ

జాకీ స్టోర్‌లో అగ్ని ప్రమాదం

కాకినాడ క్రైం, మే 4: కాకినాడ మెయిన్‌రోడ్డులోని జాకీ బట్టల దుకాణంలో శనివారం అగ్ని ప్రమాదం సంభవించింది. చందనబదర్స్ సమీపంలో ఉన్న జాకీ స్టోర్ కింది భాగంలో రిటైల్ షాపు ఉండగా పైఅంతస్తులో బట్టల స్టాక్ రూం ఉంది. శనివారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో పైఅంతస్తులో ఒక్కసారిగా దట్టంగా పొగ కమ్మి మంటలు ఎగసిపడి దావాణంలా వ్యాపించాయి. కింద షాపులో ఉన్న సిబ్బంది ప్రమాదాన్ని గమనించి అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు. దీంతో సాలిపేట అగ్నిమాపకాధికారి సుబ్బారావ్, జగన్నాథపురం ఏడీఎఫ్‌వో బి.ఏసుబాబు వారి శకటాలు, సిబ్బందితో ప్రమాదస్థలికి చేరుకుని ఇతర షాపులకు వ్యాపించకుండా మంటలను అదుపు చేశారు. విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ వల్లే అగ్నిప్రమాదం సంభవించినట్లు భావిస్తున్నామని ఏడీఎఫ్‌వోలు తెలిపారు. ఆస్తినష్టం రూ.10 లక్షల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.

ఉష్ణనిరోధక ఉపకరణాల వితరణ

కాకినాడ క్రైం, మే 4: ఎండ తీవ్రత అధికమవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ పోలీసులు సేదతీరేందుకు కొన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు ఎస్పీ సుబ్రమణి సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో ఉష్ణనిరోధక ఉపకరణాలను అందజేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం హరీష్ చారిటబుల్ సంస్థ, దుర్గా సోముప్రసాద్ చారిటబుల్ ట్రస్ట్, కృష్ణ ఎంపోరియం ల్యాండ్‌మార్క్ సంస్థలు సమకూర్చిన హ్యాట్స్, గ్లూకోజ్, గాగుల్స్, పేస్ట్, వాటర్‌బాటిళ్లను పంపిణీ చేశారు. అడ్మిన్ ఎస్పీ భాస్కరావ్ ఏఆర్ అడిషనల్ ఎస్పీ బి.సత్యనారాయణ, డీఎస్పీలు శ్రీనివాస్ రావ్, శ్రీరామ కోటేశ్వరరావ్, ట్రాఫిక్ సీఐ చైతన్యకృష్ణ పాల్గొన్నారు.